అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 282 | 23-11-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ నేరగాళ్ల బెదిరింపులకు లొంగవద్దు

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్

వార్త 2లో

## నగర ప్రజలను అలరించిన

# సాంస్కృతిక వైభవం

మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్

గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ

2 లో..



తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాల్రకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది.

## నియోజకవర్గం కోసం కలిసి పనిచేస్తున్నా

స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు స్టేషన్ ఘనా పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ నోటీసులపై మరింత సమ యం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణ యానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రె స్‌తో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు.

## అన్నపూర్ణ స్టూడియోను

# సందర్శించిన భట్టి

2

- మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన



2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మ కతను ప్రశంసించారు.



## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు

లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్ గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి

2 లో..

## కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు

# అయ్యాయి

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కీలకమైన భూములపై ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని బిఆ ర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. శని వారం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. రెండేళ్ల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే అంశంపై కనీస చర్చ జరగలేదని మండిపడ్డారు. మంత్రి మండలి, అసెంబ్లీలో చర్చిం చకుండా నిర్ణయం ఎలా తీసుకుంటారని.. రూ.5 లక్షల కోట్లు వచ్చే భూములకు కేవలం రూ.5 వేల కోట్లు ఎలా వస్తాయని? ప్రశ్నించారు. రూ.5 లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారని అన్నారు.



తొలి రోజు ముగిసిన ఆట.. సఫారీల స్కోర్ ఎంతంటే.. రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటని? ఆరోపించారు. భూ ములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5 లక్షల కోట్లు వస్తాయని అన్నారు. ప్రభుత్వ అవసరాలకు కూడా లేకుండా భూములను విక్రయిస్తున్నారని మండిపడ్డారు. కాలుష్యకారక పరిశ్రమలనే ఓఆర్ఆర్ అవతలకు పంపించాల నేది పాలసీ.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా బయటికి పంపిస్తోందని ధ్వ జమెత్తారు. కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కు అయ్యాయని ఆరోపించారు.

## స్థానిక ఎన్నికల్లో 50 శాతం మించకుండా రిజర్వేషన్లు

పంచాయితీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అర్బన్ ఫామింగ్ ట్రైనింగ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ఉద్యానశిక్షణ కేంద్రం ఆధ్వర్వంలో అర్బన్ ఫామింగ్ పథకం కింద హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో ఇంటి ఆవాసాలు, బాల్కానీలపై కూరగాయాల పెంపకంపై ఈనెల 23న శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు కొనసాగుతుందని, ఆసక్తి గలవారు ఫీజు రూ. 100/ చెల్లించి నేరుగా హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు అర్బన్ ఫామింగ్ విభాగము పబ్లిక్ నాంపల్లి, హైదరాబాద్ లేదా ఫోన్ : 8977714411 /8688848714ను సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

## పోలీసుల విచారణలో సహకరించని రవి

విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

మూడోరోజు ముగిసిన విచారణ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ము గిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విష యాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలు చుకున్నట్లు పోలీసులు అనుమా నిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధిం చిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకు న్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్ వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని



రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహా యంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్ లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విష యంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లాలని రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు

# సైబర్ నేరాలపై అవగాహన

### సైబర్ నేరగాళ్ల బెదిరంపులకు లొంగవద్దు

### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సరికొత్త కార్యక్రమానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు. చార్మినార్ వద్ద నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ.. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ప్రతి శని, మంగళవారం గడపగడపకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చార్మినార్ వద్ద సైబర్ క్రైమ్‌పై అవేర్‌నెస్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించే ప్రయత్నం చేశామన్నారు. అవగాహన లేక చాలామంది సైబర్ నేరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే ప్రతి రోజు కోటి రూపాయలు సైబర్ నేరాల్లో పోగొట్టుకుంటున్నారని వెల్లడించారు. ఓటీపీ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దన్నారు. భయపడితే అది సైబర్ నేరస్తుల బలం అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయవద్దని.. అలా చేస్తే మిమ్మల్ని ట్రాప్ చేసి మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ సింబా పేరిట వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

### ఫల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా

### అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

):2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అబినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో





ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.




# నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

## మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్ గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన



సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు,




యానాది తదితర గిరిజన తెగలున్నాయి. అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమీ గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్



లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామి,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొ÷-టటెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియదర్షి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు.తెలంగాణా-ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్ఠులు, ఫుట్ బల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.



# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

### వరుస ఎన్‌కౌంటర్ల

### ‘రవాత 37మంది లొంగుబాటు

### లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్

### గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

అక్షరకలం

# కేంద్రం లేబర్ కోడ్‌ను ఉపసంహరించాలి

## రాజధాని రైతులకు పూర్తి న్యాయం

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు**

**ఆరు నెలల్లో సమస్యల పరిష్కారం**

**ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు పూర్తి**

**కోర్టు కేసులు, వైకాపా తీరువల్ల కొంత ఆలస్యం**

**త్రిసభ్య కమిటీలో సమస్యలపై విస్తృతంగా చర్చ**

**రైతులకు మంత్రులు నారాయణ, పెమ్మసానిల హామీ**

**అమరావతి,**

రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని పురపాకల శాఖ మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు.రాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్యలకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్థం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారుల తో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ఎ÷-లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం అవుతుందని పెమ్మసాని అన్నారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ శనివారం భేటీ అయ్యిందన్నారు.అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు. సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు. గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు. 90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళు పోయాయన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నామని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమవుతుందని తెలిపారు. సమస్యలన్నింటినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రెండు వైపుల మాత్రమే సర్వే రాళ్లు వేయగలిగామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సెట్ అయ్యాక మిగిలిన రెండు వైపులా సర్వే రాళ్లు వేస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రావాలని తెలిపారు. రాజధాని గ్రామాల్లో శ్మశానాలు లేవన్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలో డీపీఆర్ రెడీ చేస్తామని.. డీపీఆర్ తయారు చేశాక గ్రామ సభలు పెట్టి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## పెళ్లి కాకముందే తల్లయిన యువతి

**పుట్టిన బిడ్డను అమ్మేందుకు యత్నించి భంగపాటు**

**కరీంనగర్,**

ఈ మధ్య కాలంలో శిశువు విక్రయాలు ఎక్కువయ్యాయి. అక్రమ సంబంధం ద్వారా పుట్టిన బిడ్డను అమ్మేసేందుకు ప్రయత్నిస్తుంటారు కొందరు మహిళలు. మరికొన్ని చోట్ల బిడ్డను పోషించే స్థోమత లేక అమ్మకానికి పెట్టేస్తున్నారు. ఇఓ మహిళ కూడా ఇలాంటి దారుణానికే పాల్పడింది. అప్పుడే పుట్టిన బిడ్డను విక్రయించేందుకు ప్రయత్నించి చివరకు ఊచలులెక్కబెడుతోంది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో యువతి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ యువతి ఓ వ్యక్తిని ప్రేమించింది. ప్రేమికుడి కారణంగా గర్భవతి అయిన యువతి.. మగబిడ్డకు జన్మనిచ్చింది. కానీ అతడు మోసం చేయడంతో బిడ్డను ఎలా పోషించాలో తెలియక దారుణ నిర్ణయిం తీసుకుంది. తనకు పుట్టిన బిడ్డను అమ్మకానికి పెట్టింది. ఏకంగా ఆరు లక్షలకు శిశువును విక్రయించేందుకు బేరం కుదిరింది. బిడ్డను విక్రయించేందుకు కొంతమంది మధ్యవర్తులుగా వ్యవహరించారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకినివానిపల్లెకి చెందిన రాయమల్లు, లత దంపతులకు శిశువు విక్రయానికి ఒప్పందం కుదిరింది. విషయం తెలిసిన బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన కరీంనగర్ టూ టౌన్ పోలీసులు.. శిశువు విక్రయాన్ని అడ్డుకున్నారు. శిశువును అమ్మేందుకు సహకరించిన 15 మందిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

**ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల**

**హైదరాబాద్,**

బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి. బంగారం ధరలుగతం పోల్చుకుంటే శనివారం భారీగా పెరిగాయి. ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.

## ఒంగోలులో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

**ఒంగోలు,**

:కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని కోరుతూ ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో బైపాస్ సెంటర్లో నిరసన తెలిపారు. లేబర్ కోడ్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి ఎస్ డి హుస్సేన్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కార్మిక సంఘాలు ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న వారి ఆందోళనను పరిగణలోకి తీసుకోకుండా నోట్గి÷ ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాల క్రితం సాధించుకున్న 29 చట్టాలను కలిపి నాలుగు లేబర్ కోడ్లుగా చేశారు. దీని వలన కార్మికులు వేతనాలు కోల్పోవడం సౌకర్యాలు తగ్గిపోవడం లేబర్ ఆఫీస్ జోక్యం లేకపోవడం వంటి చర్యలు జరుగుతాయి అంతిమంగా కార్మికులు నష్టపోతారు. కాబట్టి వెంటనే లేబర్ కోడ్లను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే తిరుపతయ్య వెంకటేశ్వర్లు సిహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.




## తల్లీ కుమారుడి హత్యను ఛేదించిన పోలీసులు

**భర్త సహోద్యోగే హంతకుడని గుర్తించిన యూఎస్ పోలీస్**

**ఎనిమిదన్నరేళ్ల క్రితం హత్యపై ఎట్టకేలకు హతంకుడి గుర్తింపు**

**న్యూజెర్సీ,**

అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్‌లో ఎనిమిదిన్నరేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసును పోలీసులు ఛేదించారు . 2017లో జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన అధికారులు అసలు నిందితుణ్ని పట్టుకున్నారు. నిందితుడికి చెందిన ల్యాప్‌టాపే అతణ్ని పట్టించడంలో కీలక ఆధారంగా పనిచేసింది. ఈ కేసులో భర్త స్నేహితుడే హంతకుడని గుర్తించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హనుమంతరావు నర్రా అనే వ్యక్తి.. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్ ప్రాంతంలో నివాసముండేవాడు. ఈయనకు భార్య శశికళ నర్రా(40), కుమారుడు అనీశ్ సాయి నర్రా(7) ఉండేవారు. 2017 మార్చి 23న హనుమంతరావు విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి.. వారి అపా÷-టం÷-మెంట్‌లో భార్య సహా కొడుకు రక్తపు మడుగులో విగతజీవులుగా పడి ఉండటం చూసి షాక్ అయ్యాడు. తల్లీకొడుకులు ఇద్దరిపై కత్తితో దారుణమైన కత్తిపోట్లు ఉండటాన్ని గమనించి.. వెంటనే పోలీసులు సమాచారమిచ్చాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. తొలుత భర్త హనుమంతరావుపై అనుమానం వ్యక్తంచేశారు. దీనికి తోడు.. అతడికి కేరళకు చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధాలున్నాయని, అతడే భార్యాబిడ్డల హత్యకు కారణమని మృతురాలి బంధువులు ఆరోపించడంతో అతడిపై విచారణ చేపట్టారు. అయితే.. ఘటనా స్థలంలో లభించిన డీఎన్‌ఏ నమూనాలు అతడితో సరిపోలకపోవడంతో వదిలేశారు. చివరకు ఆ నమూనాలు హమీద్‌వేనని ఫోరెన్సిక్ నిపుణులు వెల్లడించారు. నిందితుడు నజీర్ అహ్మద్‌కు హనుమంతరావుకు సహోద్యోగి. హమీద్ సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో నివసించేవాడు. హనుమంతరావు, హమీద్‌ల మధ్య విభేదాలున్నట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ దిశగా విచారణ చేపట్టారు. అయితే.. హత్య జరిగిన సుమారు 6 నెలలకే హమీద్ భారత్‌కు తిరిగి వెళ్లినట్టు తెలుసుకున్నారు. దీంతో భారత్‌లోని సంబంధిత అధికారుల ద్వారా సంప్రదింపులు జరిపి హమీద్ డీఎన్‌ఏ నమూనా కావాలని పలుమార్లు కోరారు. అయితే నిందితుడు వాటిని పట్టించుకోకుండా మొహం చాటేశాడు. దీంతో అక్కడి అధికారులు.. న్యాయస్థానం సహకారంతో అతడు పనిచేసే కాగ్నిజెంట్ సంస్థతో మాట్లాడి ఇండియాలో అతడు వినియోగించిన ల్యాప్‌టాప్‌ను తెప్పించుకున్నారు. దానిపై అతడి డీఎన్‌ఏ నమూనాలు సేకరించి, ఘటనా స్థలంలోని డీఎన్‌ఏ నమూనాలతో పోల్చిచూశారు. అతడి నమూనాలు సరిపోలడంతో గుట్టు రట్టయింది. దీంతో హమీద్‌ను నిందితుడిగా పేర్కొంటున్నారు అమెరికన్ పోలీసులు. నిందితుడు హమీద్‌ను తమకు అప్పగించాలని భారత విదేశాంగ శాఖను కోరారు. ఈ దారుణమైన హత్యల వెనకున్న అసలు ఉద్దేశం ఏంటనే విషయమై ఇంకా స్పష్టత రాకపోయినా.. హనుమంతరావుకు, హమీద్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత కక్షలే హత్యకు ప్రేరేపించినట్టు తెలుస్తోంది.

## విరాళరూపంలో 415 కోట్లు వసూలు

**అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు**

**కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్**

**విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ**

న్యూఢిల్లీ, అల్ ఫలాహ్ గ్రూపు ఛైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు ఛైర్మన్ సిద్దిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్-ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు. సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014-15 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేధించిన సంగతి తెలిసిందే. మాడ్యూల్‌లోని వ్యక్తులకు ఈ యూనివర్సిటీతో సంబంధాలు ఉన్నట్లు బయటపడింది. దీంతో దీని పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. మాడ్యూల్‌తో సంబంధాలు బయటపడిన తర్వాత ఇండియన్ యూనివర్సిటీల సంఘం అల్-ఫలా విశ్వవిద్యాలయం సభ్యత్వాన్ని రద్దు చేసింది. ఈక్రమంలో దిల్లీ పోలీసులు యూనివర్సిటీలపై రెండు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఫోర్జరీ, మోసం పేరిట ఇవి నమోదయ్యాయి. మరోవైపు.. విశ్వవిద్యాలయానికి న్యాక్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. విద్యాసంస్థ వెబ్‌సైట్‌లో గుర్తింపు గురించి తప్పుడు సమాచారం ప్రచురించినందుకు గానూ ఇవి జారీ చేసినట్లు తెలిపింది.

## ఇస్లాంలో బలిదానాన్ని తావులేదు

**ఉమర్‌ది ముమ్మాటికీ ఉగ్రవాదమే**

**ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించిన ఓవైసీ**

**హైదరాబాద్,**

ఎర్రకోటవద్ద ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీకి చెందిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అందులో అతడు ఆత్మాహుతి దాడిని సమర్థిస్తూ మాట్లాడాడు. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఆత్మాహుతి దాడి గురించి ఉమర్ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి బాంబు దాడిని సమర్థిస్తున్న వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. సూసైడ్ బాంబింగ్ గురించి అందరూ తప్పుగా అర్థం చేసుకుంటారని.. వాస్తవానికి అదొక బలిదాన ఆపరేషన్‌గా అతడు అభివర్ణించారు. అయితే, ఇస్లాంలో ఆత్మహత్య, అమాయకులను చంపడం ఘోరమైన పాపం. ఇలాంటి చర్యలు దేశ చట్టాలకు కూడా పూర్తి విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది ముమ్మాటికే ఉగ్రవాదమే' అని ఒవైసీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు దేశ రాజధాని సమీపంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం, ఢిల్లీ పేలుడుతో ముడిపడి ఉన్న ఉగ్రవాద మాడ్యూల్‌పై ఒవైసీ కేంద్రాన్ని ప్రశ్నించారు. 'గత ఆరు నెలల్లో స్థానిక కశ్మీరీలు ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని ఆపరేషన్ సిందూర్, మహదేవ్ సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు తెలిపారు. మరి ఈ గ్రూపు ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ ఆయన నిలదీశారు. ప్రస్తుతం ఒవైసీ ట్వీట్ వైరల్ అవుతోంది. కశ్మీర్‌కు చెందిన కొందరు వైద్యుల మాటున ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న సమయంలోనే ఈ నెల 10వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద కారులో పేలుడు చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 15 మంది మరణించారు. ఇక ఈ పేలుడుకు పాల్పడింది ఓ వైద్యుడిగా అధికారులు గుర్తించారు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వైద్యుడు ఉమర్ నబీగా గుర్తించారు. ఈ మేరకు అతడితో సంబంధం ఉన్న వ్యక్తులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విచారణలో ఉమర్ ఓ కరుడుగట్టిన ఉగ్రవాది అని తేలింది. ఉగ్ర దాడుల గురించి అతడు ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని సన్నిహితులు తెలిపారు.

## మావోలు అద్దెకున్న ఇళ్ల పరిశీలన

**కేబుల్ పనికోసం వచ్చినట్లుగా గుర్తింపు**

**ఆరా తీసిన స్థానిక పోలీసులు**

**ఏలూరు,**

ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారించారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వచ్చాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు. అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం వహించిన వాళ్లు ఎవరనే కోణంలో పోలీసులు.. ఆ ఇంటి యజమానిని ప్రశ్నిస్తున్నారు. వంబర్ 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

## నాగార్జున సాగర్ కుడికాలువకు గండి

**అధికారులను అప్రమత్తం చేసన మంత్రులు**

**యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు**

**అమరావతి,**

నాగార్జున సాగర్ కుడికాలువ గండిపై ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు అప్రమత్తం చేశారు. సమీప గ్రామాల్లోకి నీరు వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. గండి పడటానికి గల కారణాలను నివేదిక రూపంలో అందించాలని ఇరిగేషన్ అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చుతున్నారు. ఆందోళన వద్దని గ్రామస్తులకు సూచిస్తున్నారు. మధ్యాహ్నం కల్లా గండి పూడ్చి వేత పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గండి పడిన ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. అధికారులు అప్రమత్తమై నష్టాన్ని గణనీయంగా తగ్గించారని పేర్కొన్నారు. గండిని పూడ్చేయటంతో ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఇకపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో నాగార్జునసాగర్ కుడికాలువ కట్టకు గురువారం అర్ధరాత్రి గండిపడింది. ఎస్కేప్ ఛానల్ వద్ద కట్టకు గండి పడటంతో నాగులేటి వాగుకు ప్రవాహం పెరిగింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# నక్సల్స్ ఏరివేతే కాదు...గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో



ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిందనుకుంటే పొరపాటు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.

## హమాస్ తరహాలో దాడులు..ఆయుధాల సమీకరణ

### ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక

### ఎన్ఐఎ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

## ప్రభుత్వ వైఫల్యాలు ఎత్తి చూపినందుకే కక్షసాధింపు

### కెటిఆర్‌పై విచారణకు

### అనుమతి ఇందులో భాగమే

### మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్,**

అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా– ఈ రేస్ కేసులో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీకార రాజకీయదాడిలో భాగంగా కేటీఆర్‌పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్‌పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్‌కు రేవంత్ రెడ్డి తోకముడిచాడని ఆరోపించారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు మరోసారి ఈ–కార్ రేస్ కేసు పేరిట కుట్రలను తెరపైకి తెచ్చిందని హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచిన కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుని రెండు జాతీయ పార్టీలు పని చేస్తున్నాయని ఆరోపించారు. కేటీఆర్‌ను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే దమ్ములేకే కుట్రలకు తెగబడుతున్నాయని మాజీ మంత్రి మండిపడ్డారు.దేశంలో కాంగ్రెస్, బీజేపీలు కేంద్రంలో బద్ధ శత్రువులు కానీ, తెలంగాణలో మాత్రం వారిది అన్నదమ్ముల అనుబంధం అని అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఎజెండా అని ఆరోపించారు. నిన్నటికి నిన్న బీహార్‌లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయని, అలాగే యూపీలో సమాజ్‌వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్‌ను, ఢిల్లీలో ఆప్‌ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీన పరిచాయని గుర్తు చేశారు.దేశంలో యువ నాయకత్వం ఎదుగుదలను నిరోధించడమే మోదీ–బీజేపీల ఎజెండా. అందుకే అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, కేటీఆర్, ఉదయనిధి స్టాలిన్ వంటి యువ నేతలను బీజేపీ టా÷–గ్గ÷ట్ చేసిందని, ఉత్తరాదిలో అనుసరించిన వ్యూహాన్నే తెలంగాణలోనూ బీజేపీ–కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్నాయని, అందులో భాగంగానే తెలంగాణలో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టేందుకు జాతీయ స్థాయిలో బద్ధ విరోధులు ఆప్తమిత్రులు అయ్యారు. దర్యాప్తు సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఫార్ములా ఈ– రేస్‌ను పదే పదే తెరపైకి తెస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పేరుతో కేసీఆర్‌ను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే రేవంత్, బీజేపీలు కలిసి మళ్లీ ఈ–కార్ రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి గొంతుకోసింది. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, మాటమార్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని తేల్చేసింది. రాజ్యాంగబద్ధంగా కాకుండా, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని బీసీ సమాజాన్ని తడిగుడ్డతో గొంతుకోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. అటు బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటం చేస్తున్నది. అందుకే డైవర్షన్ రాజకీయాలు, డ్రామాల పాలిటిక్స్‌కు స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ–రేస్‌ను తెరపైకి తీసుకువచ్చారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ద్రోహంపై, రేవంత్ నయవంచక పాలనపై ప్రజల్లో చర్చ జరగకుండా మీడియా అటెన్షన్ మొత్తం ఈ–రేస్ చుట్టే ఉండాలని రేవంత్ కుట్రలు చేస్తున్నాడని రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

## ఇంట్లోనే గంజాయి మొక్కల పెంపు

**అచ్చంపేట,**

బహిరంగ ప్రదేశాల్లో నిషేదిత గంజాయి పండిస్తే పోలీసులకు దొరికిపోతామన్న భయంతో ఓ యువకుడు ఏకంగా ఇంట్లోనే గంజాయి సాగును మొదలు పెట్టాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు పోలీసులకు దొరికి పోయాడు. పోలీసులు దాడి జరిపి ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని అచ్చంపేట మండలం పల్కపల్లి గ్రామంలో నాగనులు మధు అనే యువకుడు గంజాయికి బానిసగా మారి ఇంట్లోనే గంజాయి మొక్కలు పెంచుతున్నాడు. గంజాయి సాగు, అక్రమ రవాణాపై , విక్రయాలపై పోలీసులు గట్టి నిఘా వేయడంతో పాటు తనిఖీలు, దాడులు చేస్తూ గంజాయిని పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు గ్రామంలోని మధు ఇంటిపై దాడి జరిపి గంజాయి మొక్కను గుర్తించి యువకుడిని అదుపులోకి తీసుకున్న స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పత్తి, సోయాబిన్ కొనుగోళ్లలో నిర్లక్ష్యం

### అఖజలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన

### జాతీయ రహదారి 44 పై ధర్నా

**ఆదిలాబాద్,**

ఆదిలాబాద్ జిల్లాలోని పత్తి ,సోయాబిన్ కోనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. హైదరాబాద్ –నాగపూర్ జాతీయ రహదారి 44 పై నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు భారీగా తరలివచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా జాతీయ రహదారిపై బైఠాయించిన రైతులు నిరసన తెలిపారు. పంటల కొనుగోలలో రెండు ప్రభుత్వాలు నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని నాయకులకు తెలిపారు. సీసీఐ తేమశాతం పేరిట పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర లభించకపోవడంతో మధ్య దళారులకు విక్రయించి పత్తి క్వింటాలుకు రూ.1500 చొప్పున నష్టపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే సీసీఐ కొనుగోలు చేస్తుందని, మిగిలిన పత్తిని రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. సోయాబీన్ కొనుగోలు సైతం పలు నిబంధనలు అమలు చేస్తున్నారని, వేలిముద్ర తప్పనిసరి చేయడంతో రైతులు పంటను అమ్ముకునే పరిస్థితి లేదని వాపోయారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న సోయాబిన్ పంటను మార్క్ ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులకు విక్రయించిన నష్టపోతున్నారని తెలిపారు. పంటల కొనుగోలులో నిబంధనలు ఎత్తివేసే వరకు ఆందోళన నిర్వహించనునట్లు అఖిలపక్షం నాయకులకు తెలిపారు. రైతుల ఆందోళన ఫలితంగా జాతీయ రహదారిపై వాహనాలు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి.

## దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు మావద్ద లేరు

### హైకోర్టుకు తెలిపిన పోలీసులు

**అమరావతి,**

మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## కుప్పం ప్రజలకు అండగా ఉంటా

### స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ

### రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి

**కుప్పం,**

కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

### ఇది ఇకముందూ కొనసాగుతుంది

### రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన

### స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి

**రంపచోడవరం,**

ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ÷ూగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

## వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమం

**విజయవాడ,**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. రైతు కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రైతులకు ఎంతో సాయపడుతోంది. తాజాగా, వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని తానా విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజాలు, భద్రతా కిట్లు అందజేసింది. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి వాసంసెట్టి సుభాష్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, గన్నవరం ఎమ్మెల్యే వెంకటరావు యర్లగడ్డ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడవల్లి నరసయ్య లాంటి ప్రముఖులు హాజరయ్యారు. తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో, పురుగుమందులు తగ్గించడానికి ఉపయోగపడే ఆధునిక పవర్ స్ప్రేయర్లు, కోత అనంతరం పంటలను వర్షం, గాలి వంటి సమస్యల నుండి రక్షించే పరజాలు పంపిణీ చేశారు. గ్రామ రైతులు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ పేద, మధ్య తరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇవి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న నాయకులు.. తానా ట్రెజరర్ రాజా కసుకుర్తితో పాటు ఇతర నాయకుల సేవాస్ఫూర్తిని అభినందించారు. భారతీయ రైతుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయ సంస్థ చేస్తున్న ఈ సేవ 'అమూల్యమైనది, మాతృభూమికి గొప్ప సేవ' అని పేర్కొన్నారు. స్థానిక తానా వాలంటీర్, రైతు నాయకుడు శ్రీధర్ కలపాల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## స్విమింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**వలిగొండ నవంబర్ 22 అక్షరకలం:**

ఈ నెల 30 నుండి డిసెంబర్ 5 వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి గుండు ఉదయ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రహిసున్నిసా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడల్ స్కూల్ విద్యార్థి గుండు ఉదయ్ అండర్ – 19 భువనగిరి లో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థి గుండు ఉదయ్ ని మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ రహి సున్నీసా బేగం, ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య, ఉపాధ్యాయులు సతీష్ రాజ్, సీతారామరాజు, లింగస్వామి, రాజు, విద్యార్థిని అభినందించారు.

## మార్కెట్ వ్యాపార కమిటీ ఎన్నికల అడహాక్ కమిటీ ఎన్నిక



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 22:**

పట్టణ మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవికి నిర్వహించనున్న ఎన్నికల కొరకు శనివారం ఎన్నికల అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 10న జరగనున్న ఎన్నికలకు గవర్నింగ్ బాడీ సభ్యులుగా కర్ర మహేందర్ రెడ్డి, రొడ్డ మోహన్, సభ్యులుగా బీరం రవి, కట్ల మోహన్, తౌటం శ్రీనివాస్, మాయ శ్రీనివాస్, పిట్టల సుధాకర్ లను ఎన్నుకున్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వలిగొండ నవంబర్ 22 అక్షరకలం: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మూసి వాగు





నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను స్థానిక పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం. వలిగొండ పట్టణ శివారులో రెండు ట్రాక్టర్లలో ఉండాడి ఆంజనేయులు, గొలుసుల అశోక్ లు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించి, ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:**



రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి – ముల్కల బ్రిడ్జ్, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జ్, ఇతర ప్రాంతాలలో ఆర్ అండ్ బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులతో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి, గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన బ్లాక్ స్పాట్ లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. బ్లాక్ స్పాట్ ల వద్ద స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, రంబుల్ స్టిక్స్, వేగనియంత్రణ సూచికలు, రాంగ్ రూట్లో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, కమీషనరేట్ పరిధిలో తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి, వాటికీ నివారణ మార్గాలు చేస్తూ, రోడ్ ప్రమాదాల సంఖ్య తగ్గించడం జరుగుతుందని తెలిపారు. అతివేగంతో బాధ్యతారహిత్య ప్రయాణాల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల వలన ఎక్కువగా కుటుంబాలు విచ్చిన్నం అవుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని విద్యార్థులకు సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, చలికాలంలో మంచు వల్ల రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడం సైతం ప్రమాదాలకు ఒక కారణమని, దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని, నెమ్మదిగా ప్రయాణించాలని కోరారు.

## వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా రాహుల్!

### దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లీ పునరాగమనం

భారత్ –దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య



వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి. చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.

## 2026 మినీ వేలాన్ని ఆపేయండి

### భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప

ఐపీఎల్ 2026 మినీ వేలాన్ని ఆపేయాలని బీసీసీఐకి భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సూచించాడు. ఈ వేలం ప్రక్రియను ఆపేసి ఏడాది పాటు ఆటగాళ్లను ట్రేడ్ చేసుకునే అవకాశం కల్పించాలన్నాడు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఐపీఎల్‌లో మార్పులు చేయాలని తెలిపాడు. రెండున్నర నెలల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నీని 6 నెలల టోర్నీగా మార్చాలని సూచించాడు. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ప్రాతినిథ్యం వహించిన రాబిన్ ఊతప్ప 205 మ్యాచ్‌లు ఆడి 4952 పరుగులు చేశాడు. 2014లో కేకేఆర్ టైటిల్ గెలవడంలో రాబిన్ ఊతప్ప 660 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఐపీఎల్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. లీగ్ స్వరూపాన్ని మార్చాలన్నాడు.'ఐపీఎల్ టోర్నీని స్టార్టప్ దశకు మించి తీసుకెళ్లడం లేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ లీగ్ ఇది. మారుతున్న కాలానికి అనుగుణంగా టోర్నీని మార్చాలి. వేలం ప్రక్రియను నిలిపేసి ఏడాది పాటు ట్రేడ్ విండో తెరిచి ఉంచాలి. వేలాన్ని పక్కన పెట్టి డ్రాఫ్ట్ సిస్టమ్‌ను తీసుకు రావాలి. నేను ఐపీఎల్ ఆడుతున్నప్పటి నుంచి ఈ విషయం చెబుతున్నా. కానీ వారు టీవీ వినోదం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు. డ్రాఫ్ట్ విధానం




అంతకంటే గొప్పది కావొచ్చు. ఇది అభిమానులను ఆకట్టుకుంటుంది. దీన్ని అమలు చేయండి. అంతేకాకుండా ఐపీఎల్ 6 నెలల లీగ్‌లాగా ఉండాలని నేను భావిస్తున్నాడు. మధ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లను నిర్వహించాలి. కానీ, ఐపీఎల్ అభివృద్ధి చెందాలి'అని రాబిన్ ఊతప్ప పేర్కొన్నారు. డ్రాఫ్ట్ సిస్టమ్ అంటే ఆటగాళ్లను సమాన పద్ధతిలో జట్లకు కేటాయించడానికి ఉపయోగించే విధానం. అత్యుత్తమ ప్రతిభను కనబర్చే క్రికెటర్లపై ఒక ఫ్రాంచైజీ గుత్తాధిపత్యం ఉండకుండా జట్ల బలబలాల మధ్య సమతుల్యం తీసుకురావడానికి దీన్ని ప్రవేశపెట్టారు. డ్రాఫ్ట్‌లో అర్హత ఉన్న ఆటగాళ్ల సమూహం నుంచి జట్లు వంతులవారీగా ఎంపిక చేసుకుంటాయి.

## లేబర్ కోడ్ అమలును వెంటనే విరమించుకోవాలి

### సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 22:**

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. నేటి నుండి అమలు కానున్న లేబర్ కోడ్ లకు నిరసనగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని పలు గనులు, విభాగాలపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, బీహార్ లో బిజెపి ప్రభుత్వం గెలవడంతోనే లేబర్ కోడ్ ల అమలుకు పూనుకున్నదని, ఈ కోడ్ లు అమలు అయితే, కార్మికులకు పలు హక్కులు లేకుండా పోతాయన్నారు. కార్మిక సంఘాలు కార్మికులను చైతన్య పరుస్తున్నాయని, కార్మిక సంఘాలు బలహీనపడేలా, బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు మరింతగా లాభార్జనకు చేసుకునేలా చట్టాలను రూపొందించారని తెలిపారు. లేబర్ కోడ్ ల ప్రకారం మహిళలచే 24 గంటలు పనిచేయించుకోవచ్చునని, సంస్థలు కార్మికులకు పిఎఫ్ 10 శాతంకు తగ్గింపు లేదా పూర్తిగా చెల్లించకుండా ఉండవచ్చునని, పరిశ్రమలలో 51 శాతం ఓట్లు వస్తేనే గుర్తింపు సంఘంగా ఉండాలని, 20 శాతం కన్నా తక్కువగా వచ్చిన కార్మిక సంఘాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, పరిశ్రమలను పరిశీలించే అధికారుల పర్యవేక్షణ లేకుండా అధికారాలు తగ్గించారని, సూపర్వైజర్లకు కార్మిక చట్టాలు వర్తించకుండా చేశారని, వేజ్ బోర్డులు ఉండవన్నారు. చివరకు కార్మికులకు సమ్మె హక్కు లేకుండా లేబర్ కోడ్ ల పేరుతో పాలక ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అన్ని కార్మిక సంఘాలు ఈ లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తుంటే కేంద్ర అనుబంధ సంఘం స్వాగతించడం సరైనది కాదని తెలిపారు. భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలలో పాల్గొని, కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆదర్శ్, దెబ్బటి తిరుపతి, నాగవెల్లి శ్రీధర్ కుక్కల శ్రీనివాస్, అమీర్, సురేష్, పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 22:**

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తూ, వైద్య సహాయం అందిస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, నాయకుడు సొత్కు సుదర్శన్ లు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ లో లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన కార్పొరేట్ వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల పెంచడంతో పాటు సీఎం సహాయనిధి కింద పేదలకు మెరుగైన వైద్యం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకు రమేష్, ఎండి జావిద్ ఖాన్, మాయా తిరుపతి, కడారి జీవన్ కుమార్, బోల్గాం భద్రయ్య గౌడ్, అన్నం వెంకటేష్, పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం....

- మెదక్ జిల్లా లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు....
- పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం....
- మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి....

**నర్సాపూర్, నవంబర్ 22 (అక్షర కలం):-**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ



కేంద్రంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కార్మిక గనులల శాఖ,మెదక్ ఇన్చార్జి మాత్యులు వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూజిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని ,900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీ కి అందించామన్నారు. 21 కోట్ల వడ్డీలేని రుణాల



అందించామని,రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తున్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల కోసం కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతినెల మంత్రిగారు నియోజకవర్గంలో వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం వర్షానికి నానిపోయి నల్లగా మారిందని నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్నాళ్లకు బోనస్ ఇవ్వాలని, కొంతమంది రైస్ మిల్లర్లు దొడ్డి ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కృష్ణ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని మనం మంత్రి విన్నవించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు.ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో 50 శాతం మించకుండా రిజర్వేషన్లు

### పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, (అక్షర కలం):-**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

## మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**అక్షరకలం మునుగోడు**

మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ఉద్దేశమని తెలిపారు, ప్రతి మహిళకు చీరలు అందజేస్తామని చెప్పారు, గ్రామాలలో బెల్ట్ షాపులు లేనప్పుడే కుటుంబాలు బాగుపడతాయని, ఇంటి యాజమాని మద్యానికి బానిస కాకుండా ఉండటం వల్ల పిల్లల భవిష్యత్తు చక్కగా ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్క మహిళ స్వశక్తి ఎదగాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ ఎన్. నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, సూపరిడెంట్ విజయభాస్కర్, మహిళా సంఘాల గ్రూప్ లీడర్లు, మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి హరీష్ రావు

**అక్షరకలం - మర్రిగూడ**



బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు, ఆయనకు అత్యంత సన్నిహితులైన దేశ్ ముఖ్ కి, కొద్ది రోజుల క్రితం వివాహం జరుగగా, ఆ సమయంలో హరీష్ రావు తండ్రి మరణించడంతో వివాహానికి హాజరు కాలేక పోయారు. అందువల్ల దేశ్ ముఖ్ నివాసమైన మర్రిగూడ మండల కేంద్రానికి, శనివారం వచ్చిన ఆయన నూతన జంటను ఆశీర్వదించారు..తన కుడి భుజమైన దేశ్ ముఖ్ తో కాసేపు మాట్లాడి మంచి, చెడు అడిగి తెలుసుకున్నారు. రాజకీయంగా, బంధు మిత్రుల పరంగా దేశ్ ముఖ్ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అనే చెప్పుకోవాలి. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, ఉజ్జిని యాదగిరి రావు, విజయ రామారావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, కర్నె ప్రభాకర్, బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ అంజన్ రావు, జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, బచ్చు రామకృష్ణ, వెంకట రమణారెడ్డి, మలిగిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఊరు పక్క నాగేష్, ఆయిల్ నరసింహ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:**

కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి హనుమంత్ రెడ్డి లతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందిన సందర్భంగా జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందన కవిత రాశారు.



## రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సీలింగ్ రిజర్వేషన్ల జీవో పాత్రుల దహనం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:**

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 50 శాతం సీలింగ్ రిజర్వేషన్ల జీవో పాత్రులను బీసీ సంఘం నాయకులు శనివారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ సభ పేరుతో బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, హామీ ఇచ్చి బీసీలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న స్పష్టమైన వైఖరి లేకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క అంశాన్ని పరిష్కరించిన పాపాన పోలేదని, మభ్యపెట్టి మోసం చేయడమే అవుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షపాతి అని చెప్పుకునే బిజెపి 42 శాతం రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడంలో నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ రెండు పార్టీలు ధోరణిని విడనాడి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కాంగ్రెస్, బిజెపి పార్టీలను డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదని, అలాగే బిజెపి వైఖరిని బీసీ సమాజం ముందు ఎండగట్టి బిజెపిని బీసీల ముందు దోషిగా నిలబెట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకన్న, శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, కర్రె లచ్చన్న, వేముల అశోక్, కీర్తి బిక్షపతి, మంచిర్ల సదానందం, తన్నీరు భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:**

యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో యువతా మేలుకో ఫౌండర్ చాట్లపల్లి పురుషోత్తం తో కలిసి యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యువతా మేలుకో యాంటీ డ్రగ్స్ క్యాంపెన్ లో భాగంగా మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టడి చేయాలని, యువత ప్రవర్తనను తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలతో సమయం గడపాలని, ఏదైనా మార్పు వస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందరం కలిసికట్టుగా మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.



## కాలనీ స్థాయిలో అవగాహన కల్పించాలి

**తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజలింగు మోతె**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:**



గుడుంబా ప్రమాదాలు, ఆరోగ్య నష్టాలు, కుటుంబాల నాశనం వంటి విషయాలపై సంబంధిత అధికారులు కాలనీ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలు దాని నుండి దూరంగా ఉంటారని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శనివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యువత, మహిళలు, యువజన సంఘాలు కాలనీలో గుడుంబాకు వ్యతిరేక తీర్మానాలు చేసేలా కృషి చేయాలన్నారు. కుటుంబాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసులకు సహకారం అందించాలని తెలిపారు. గుడుంబా చేసేవారికి ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ జీవనోపాధి సూచించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తే, వారు ఈ అక్రమ పని వదిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలహీనవర్గాల సంక్షేమ సంఘం మేకల శేఖర్, లు పాల్గొన్నారు.

## గీతా కార్మిక రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ :



**అక్షర కలం: చిట్యాల నవంబర్ 22**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28, 29, 30 తేదీలలో సూర్యపేట కేంద్రంలో నిర్వహించనున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు మామిడి హనుమంతు, ఉడుగు సత్తయ్య, బూరుగు శ్రీను, గుణగంటి సైదులు, వీరమల్ల చంద్రమౌళి, వంగాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**అక్షర కలం: చిట్యాల, , (నవంబర్ 22)**

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త గుంటోజు వీరయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు శనివారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో 16 వేల రూపాయలు పార్టీ సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి చేతులమీదుగా ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు నెలికంటి నరసింహ, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, సురగంటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, దేశ బోయిన లింగస్వామి, అరూరి శంభయ్య, దేశబోయిన నరసింహ, మామిడి రాములు, నాతి కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

## భజరంగ్ సన్మానించిన బీసీ సంఘం నాయకులు



నల్లగొండ అక్షర కలం

సౌత్ ఇండియన్ మీడియా అవార్డ్స్ కు ఎంపికైన సాక్షి సీనియర్ స్టాఫ్ ఫోటోగ్రాఫర్ కంది భ జరంగ్ ప్రసాద్ ను లయన్స్ క్లబ్ లో జరిగిన బిసి సంఘం సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు 80 అవార్డులు స్వీకరించడం అభినందనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ మునస ప్రసన్న కుమార్, టౌన్ చేసి చైర్మన్ పుట్ట వెంకన్న, ఊరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బకతట్ల వెంకన్న, తిరుపతయ్య, చిలక రాజు సతీష్ కుమార్ వడ్డబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయిబాబా పల్లకి సేవ



నల్లగొండ అక్షర కలం

సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం బాబా పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. మేధా తాళాలతో భజనలు కీర్తనలు, కోలాట బృందంతో పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రసాదం పంపిణీ చేశారు. సత్య సాయి సేవ సమితి కన్వీనర్ పున్న విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా పురుష సేవాదళ్ సభ్యులు, బాలవికాస్ విద్యార్థులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ నవంబర్ 22 అక్షరకలం:

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి,కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలు పంపించాలని,కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో,సంగెం,సుంకిశాల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యంలో తేమ శాతం పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కాంట వేయాలని,మార్కెట్లో ఉండటానికి అవకాశం లేదన్నారు.మార్కెట్ యార్డ్ కు సరిపడా లారీలు రావట్లేదని నిర్వాహకులు తెలుపడంతో కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు.కొనుగోళ్లలో వేగం పెంచాలని,రైస్ మిల్లుల వద్ద లారీలను ఆపు కోవద్దని మిల్లర్లకు సూచించారు.అవసరవైతే అదనంగా లారీలను పంపాలన్నారు.కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలు పంపకుంటే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ,వ్యవసాయ అధికారి అంజనీ దేవి,ఆర్ఐ కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కార్యాలయ సూపర్వైజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీజీటీఏ జిల్లా అధ్యక్షుడిగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్

అక్షర కలం, మందమర్రి నవంబర్ 22:

తెలంగాణ రాష్ట్ర తహశీల్దార్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో బాధ్యతలు చేపట్టిన ఆయన సేవలు, ప్రజలకు మరింత ప్రయోజనం కలిగిస్తాయని తెలిపారు. అదేవిధంగా పట్టణానికి చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతి కుమార్, ఎండి ఖాసీం తులసీ వాసు లు మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్, ఆర్ఐ గణపతి రాథోడ్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## బాల్య వివాహాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా సంక్షేమ అధికారి కే. నర్సింహారావు





సూర్యాపేట అక్షర కలం

స్థానిక చివ్వేంల మండల పరిధిలోని మున్యానాయక్ తండా నందు మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమ%శీ% నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహరావు గారు మాట్లాడుతూ బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా బాల్యవివాహలపై అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి, మన రాష్ట్రాన్ని అదేవిధంగా మన సూర్యాపేట జిల్లాని బాల్య వివాహ రహిత రాష్ట్రంగా, జిల్లాగా మార్చడం మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారు. శారీరకంగా, మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు, మొత్తం సమాజ పురోగతిని కూడా అడ్డుకుంటుంది. మన తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కఠిన చర్యలు తీసుకుంటోంది. బాల్య వివాహాలను నిషేధిస్తూ చట్టాలు ఉన్నాయి అన్నారు అదేవిధంగా ఐసీపీఎస్, చైల్డ్ హెల్ప్ లైన, పోలీసులు సభ్యులుగా కలిసి ఎప్పటికప్పుడు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారు. మీ చుట్టుపక్కల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని అన్నారు ఈ కా ర్యక్రమంలో అంగన్వాడీ సూపరవైజర్ మంగతాయమ్మ జిల్లా బాలల రక్షణ అధికారి రవి మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ చైతన్య చివ్వేంల పీహెచ్సి డాక్టర్ భవాని, ఐసీపీఎస్ నాగరాజు, జెండర్ స్పెషలిస్ట్ వినోద్ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ....

### మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...

### ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి...

అక్షర కలం నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా పట్టణ కేంద్రంలో శనివారం నాడు శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా"ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి. అనంతరం మాట్లాడుతూ మహిళల సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని , మహిళలను గౌరవంగా శక్తివంతంగా సామాజిక స్థాయి పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రభుత్వం



అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ , మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్ణాటక లింగారెడ్డి , హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , మహిళలు,మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్షిప్ కప్ సీజన్ 1 విజేత సజ్జు జట్టు



అక్షర కలం, మందమర్రి నవంబర్ 22:

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం వేదికగా గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఫ్రెండ్షిప్ కప్ సీజన్ 1 క్రికెట్ టోర్నమెంట్ శనివారంతో ముగియగా, ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్లో వండర్ స్టోన్స్ జట్టుపై సజ్జు జట్టు విజయ సాధించి, ట్రోఫీని కైవసం చేసుకుంది. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్లో సజ్జు జట్టు, వండర్ స్టోన్స్ జట్లు ఫైనల్ కు చేరుకోగా, మొదటగా బ్యాటింగ్ కు దిగిన సజ్జు జట్టు 12 ఓవర్లో 109 పరుగులు చేసింది. అనంతరం 110 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వండర్ స్టోన్స్ జట్టు 10 ఓవర్లో కేవలం 67 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో సజ్జు జట్టు 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై, గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా ఫైనల్ మ్యాచ్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన సాయి ధారావత్ కు మ్యాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందజేయగా, టోర్నమెంట్ మొత్తంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన దారా శశి కీ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందజేశారు. శనివారం జరిగిన సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్లు ఉత్కంఠ భరితంగా సాగగా, చివరికి సజ్జు జట్టు టోర్నీ విజేతగా నిలిచింది. సజ్జు జట్టులోని పచ్చమట్ల శ్రీకాంత్ 19 బంతుల్లో 31 పరుగులు, ధార శశి 12 బంతుల్లో 28 పరుగులు సాధించటంతో పాటు బౌలింగ్ లో సజ్జు జట్టు క్రీడాకారుడు సాయి ధరావత్ 3 ఓవర్లు బౌలింగ్ చేసి, 17 పరుగులు ఇచ్చి, మూడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. సజ్జు జట్టుకు వండర్ స్టోన్స్ జట్టు ఎక్కడ గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, క్రీడల వలన యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా, క్రీడలపై ఆసక్తి చూపుతున్నారని, క్రీడలు యువతని మంచి మార్గంలో ప్రయాణించడానికి మంచి వేదిక అని తెలిపారు. క్రీడల పట్ల దృష్టి పెట్టడంతో వారి ఆలోచనలు చెడు మార్గాలకు ప్రయాణించకుండా చేస్తుందన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతే తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం పోటీలు నిర్వహించి యువతన ప్రోత్సహించిన ఆర్గనైజర్ తిరుపతిరెడ్డిని ఎస్ఐ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇరు జట్ల క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్ కి ఆర్థిక సాయం అందించినకాంగ్రెస్ నేత "చల్లాకృష్ణ "




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బింగి విజయ్ కుమార్ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంబూరు దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా కృష్ణన్న " మృతుల కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, నేడు ఆదివారం రోజు"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సహాయంగాలి చల్లా కృష్ణన్న 5,000/ రూపాయలు మరియు 100 కిలోల బియ్యం కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికిఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ పాల్గొనడం జరిగంది.

## లేబర్ కోడ్ లు రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమమే

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 22:

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ఖజానా నింపడానికి, కార్పొరేటర్లకు కార్మిక వర్గాన్ని బానిసలు చేయడానికి తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో దేశవ్యాప్త ఉద్యమం తప్పదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కాసీపేట రాజేశం తెలిపారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి ఓసిపి లో కాంట్రాక్ట్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధరించి నిరసన తెలిపి, అనంతరం లేబర్ కోడ్ పత్రులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ, ప్రభుత్వాలు దేశ అభివృద్ధి పునాదులుగా ఉన్న కార్మిక వర్గ హక్కులను మరింత బలపర్చే విధంగా ముందుకు పోవాలి కానీ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా కార్పొరేట్ల ఖజానా నింపడమే దేశ అభివృద్ధికి పునాది అన్నట్లు ఊడిగం చేయడానికే కార్మిక హక్కులను బలి చేస్తూ, లేబర్ కోడ్ లను అమలు చేయాలని రాష్ట్రలపై ఒత్తిడి చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గంతో పెట్టుకుంటే రాజ్యాలే భూస్థాపితం అయిన నిజాలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మారిపోతుందని తెలిపారు. బిజెపి మోడీ ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమము తప్పదని స్పష్టం చేశారు. దీనికి కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంపత్, సురేష్, సమ్మయ్య, రాజాలింగు, విద్యాసాగర్, రాఘవేంద్ర, సురేష్, వినయ్, శ్రీధర్, ప్రదీప్, కుమార్, వివిధ విభాగాల పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు : ఎమ్మెల్యే వీరేశం

ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.



అక్షర కలం చిట్యాల : (నవంబర్ 22 )

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో బిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అలాగే మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వ పాలకులు పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతూ రెండేళ్ల కాలంలోనే అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరిట అన్ని పథకాలలో అవినీతికి పాల్పడి రాష్ట్ర సంపదను లూటీ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కు నూకలు చెల్లాయని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల, పాలకుల పట్ల అమితమైన విశ్వాసంతో ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే దానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాట%శీ% వెంకటేశం, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, బెల్లి సత్తయ్య, జనగాం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆధార్ మెండేటరీ బయో మెట్రిక్..



అక్షర కలం సూర్యాపేట



సూర్యాపేట జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థుల ఆధార్ మెండేటరీ బయో మెట్రిక్ 5 -15 సంవత్సరాల వారికి అప్డేట్ చేయడానికి చేసిన ఒక రోజు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జాయింట్ కలెక్టర్ శ్రీ సీత రామ రావు గారు హాజరు అయ్యి మండల ఆపరేటర్ లకు సూచనలు ఇవ్వటం జరిగినది. ప్రతి మండలానికి ఒక ఆపరేటర్ ను ఎస్. ఎన్.ఆర్ ఏజెన్సీ వారీ ద్వారా రాష్ట్ర కార్యాలయం వారు నియమించటం జరిగినది. వీరు వారికి కేటాయించిన మండలం లోని అన్ని పాఠశాలలో విద్యార్థుల ఆధార్ సవరణలు(పేరు, పుట్టిన తేదీ) చేసి అలాగే మెండేటరీ బయో మెట్రిక్ లు కూడా అప్ డేట్ చేయాల్సి ఉన్నది. ఇట్టి అప్ డేట్ లు జిల్లా వ్యాప్తంగా 24532 విద్యార్థులకు చేయ వలసిఉన్నది. ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలకి ఒకసారి బయో మెట్రిక్ అప్ డేట్ చేయాలి. పాఠశాలలో చదివే విద్యార్థుల బయో మెట్రిక్స్ ఆధార్ లో చాలా మంది తల్లి దండ్రులు విద్యార్థులను అప్ డేట్ చేయలేదు . కావున పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినారు.ప్రతిఒక్క ఆపరేటర్లకు పాఠశాలల వారిగా ఉన్న వివరాలను ఇవ్వటం జరిగినది. ఇట్టి ఏజెన్సీ ఆపరేటర్ లు పాఠశాలకు వెళ్ళి విద్యార్థుల బయో మెట్రిక్స్ త్వరిత గతిన పెండింగ్ ఉన్న వారివి పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ గారు సూచనలు ఇవ్వటం జరిగినది. ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కో ఆర్డినేటర్ ప్రవీణ్,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, శ్రవణ్ కుమార్, సూర్యనారాయణ జిల్లా సెక్టో రియల్ అధికారులు,కలెక్టరేట్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గఫార్ అహ్మద్ , శ్రీధర్ జిల్లా టెక్ నికల్ పర్సన్, ఎస్. ఎన్ అర్ ఏజెన్సీ మహేందర్,దస్తగిరి మరియు ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## పొలిశెట్టిగూడెంలో దిగుమతిశాఖ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం

తొలిసారిగా సొంతఊరు పొలిశెట్టిగూడెం వస్తున్న వెంకటేశ్వర్లకు గ్రామ ప్రజలు బాంబులతో ఘన స్వాగతం



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

చాంబర్ ఆఫ్ కామర్స్ 2025 ఎన్నికల్లో ఖమ్మం రూరల్ మండలం, పొలిశెట్టిగూడెం గ్రామస్తుడు వడ్డే వెంకటేశ్వర్లు దిగుమతి శాఖ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శనివారం విజయం సాధించి సొంత గ్రామమైన పొలిశెట్టిగూడెంకు వడ్డే వెంకటేశ్వర్లు వస్తున్న సందర్భంగా మొదటిగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు బాంబుల మూతలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం రూరల్ ఎస్సై వడ్డే వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వడ్డే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తాను మారుమూల గ్రామమైన పొలిశెట్టిగూడెంలో జన్మించినప్పటికీ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక మార్కర్ గా, మార్కెట్లో దిగుమతిశాఖ, ఎగుమతిశాఖలకు గుమస్తాగా, ఒక కమిషన్ ఏజెంట్ గా అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యాపార పరంగా ఒక నెంబర్ వన్ బ్రాండ్ గా ఎదగగలిగానన్నారు. గ్రామ పెద్దల సహకారంతో గ్రామంలో రామాలయ నిర్మాణం, స్మశానవాటిక ఏర్పాటు, పాఠశాల అభివృద్ధి, పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారాన్ని అందించానని, అదేవిధంగా ఈ గ్రామానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మోడల్ మార్కెట్ గా రూపుదిద్దుకుంటున్న సందర్భంగా రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించానని గ్రామ రైతుల పంటలకు నష్టం జరగకుండా చూస్తానన్నారు. రానున్న మోడల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర, సకాలంలో చెల్లింపు, ప్రత్యేక విశ్రాంతి భవనం, తగిన గుర్తింపు ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రజలు రైతులు వడ్డే వెంకటేశ్వర్లను శాలువులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతిశాఖ ప్రధాన కార్యదర్శి యర్ర అప్పారావు, ఈసీ మెంబర్లు కందిబండ నరసింహారావు, బండి సతీష్, మల్లెల అప్పారావు, జుట్టుకొండ చైతన్య, రాయపూడి రవి, సిరికొండ వెంకటేశ్వర్లు, సాదే శంకర్, జంగిలి రమణ, సారిక పాపారావు, రాయల శ్రీనివాసరావు, ఏ.ఆర్.కె మధు, సెంట్రల్ ఈసీ నెంబర్లు పోట్ల రామనాథం, వంగవీటి హరీష్, మాటేటి కిరణ్, గిరి 786 లతోపాటు చెరుకు రవి, కొమ్మిగిరి రమేష్, అల్లి సాబు, మామిడాల వెంకటేష్, మాసారపు శ్రీను, మాసారపు సత్యనారాయణ, వడ్డే రామయ్య, వడ్డే కొండయ్య, భూక్య సంతు, కళ్యాణపు రామారావు, అల్లెం సత్యంరెడ్డి, శివ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించిన కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస చారి...

కొల్చారం, నవంబర్ 22( అక్షర కలం ):-

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కొల్చారం మండలానికి మంజూరైన 74 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను నేడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా నర్సాపూర్ లో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కొల్చారం మండలం నుండి వచ్చిన లబ్ధిదారులకి కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం కూడా ఆధ్వర్యంలో అందరికీ చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పార్టీ ముత్యం గారి గోవర్ధన్, ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు నాయక్, అర్చనపల్లి



శ్రీరాములు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగోడు లక్ష్మయ్య , దుర్గా గౌడ్, శ్రీను, వడ్ల చంద్రం, చిన్న ఘనపూర్ మాజీ సర్పంచ్ భారతమ్మ లక్ష్మిపతి , మాజీ పిఏసిఎస్ చైర్మన్ నాగయ్య, అప్పజి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫాహాజ్ , తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం, అయిలి యాదగిరి, బండి మల్లేశం, నాయకులు కొమ్ముల రవీందర్ గౌడ్, వెంకట్ గౌడ్ , కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ





అక్షర కలం/ తిరుమలాయపాలెం:

తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ.19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... “కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగేశ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## దంత సమస్యలకు చక్కటి చికిత్స

అధునాతన సదుపాయాలతో సృజన డెంటల్ హాస్పిటల్

ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సృజన, డాక్టర్ వంశీకృష్ణ

అక్షరకలం - నల్గొండ టౌన్

దంత సమస్యలకు చక్కటి చికిత్స అందిస్తామని సృజన డెంటల్ హాస్పిటల్ డాక్టర్లు సృజన, వంశీకృష్ణ లు పేర్కొన్నారు. శనివారం కీర్తి హాస్పెటల్ సమీపంలో నూతన డెంటల్ హాస్పిటల్ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంత సమస్యలలో దంత క్షయం, (కావిటీలు), చిగుళ్ల వ్యాధులు, పంటి నొప్పి,దంతాలు ఊడిపోవడం వంటివి సాధారణమైనవన్నారు.ఈ సమస్యలకు సరైన దంత శుభ్రత పాటించకపోవడం, ఆహారపు అలవాట్లు, ధూమపానం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయన్నారు. ప్రతిరోజు



బ్రష్ చేయడం, ఫ్లాస్ చేయడం క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సంప్రదించాలని చెప్పారు. సాధారణంగా దంత సమస్యలు దంత క్షయం నోటిలోని చక్కెరలను ఆమ్లాలుగా మార్చినప్పుడు ఇది ఏర్పడుతుందని, ఇది దంతాలను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.దుర్వాసన, దంతాలపై నల్ల మచ్చలు, పంటి నొప్పి, చిగుళ్ల వ్యాధి, చిగుళ్లు వాపు, ఇన్ఫెక్షన్‌కు గురి కావడం జరుగుతుందని తెలిపారు. సృజన డెంటల్ హాస్పిటల్ లో చక్కటి అదునాతన వైద్య పరికరాలతో చికిత్స అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తుల మృతి

చెట్టుకు బైకు ఢీకొని ఒకరు, కాలువలో ఆటో పడి మరొకరు మృతి

చిట్యాల అక్షర కలం



నల్గొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున వేరువేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అతివేగంతో బైక్ పై వెళుతున్న వ్యక్తి అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టడంతో మిర్యాలగూడకు చెందిన నకరికంటి కౌశిక్ (25) అనే యువకుడు మృతి చెందాడు హైదరాబాదులో ఉన్న తన సోదరుని వద్దకు వెళ్లి మిర్యాలగూడకు బైక్ పై వస్తుండగా చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులో బైకు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని తెలియజేశారు. మరొక ప్రమాదంలో చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన అంతటి శీనయ్య (39) వ్యక్తి ప్యాసింజర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. చిట్యాలకు కిరాయి కోసం వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతూ ప్రమాదవశాత్తు పెద్ద కాపర్తి వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న కాలువలోకి ఆటో పల్టీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన అతనిని ఎవరు చూడకపోవడం తో కాలువలో పడి మృతి చెందాడు. ఈ రెండు ప్రమాదాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ తెలియజేశారు●

## చేగుంట వడియారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి....

- చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని జీరో యాక్సిడెంట్ జోన్ గా తయారు చేయాలి...

- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు....

మెదక్, నవంబర్ 22 (అక్షర కలం):-

కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే, ఫారెస్ట్, ఆర్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసిన ఎంపి రఘునందన్ రావు జిల్లా కేంద్రంలోని చేగుంట వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం అత్యవసరమని మెదక్ ఎంపీ అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం రైల్వే పెండింగ్ లో ఉండడం వల్ల ప్రతి సారి వందలాది వాహనాలు రెండు వైపులా నిలిచిపోవడంతో అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొంటున్నాయన్నారు.రద్దీ సమయంలో పాదచారులు ట్రెక్కులు దాటే పరిస్థితి ఏర్పడి పెద్దా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రోడ్డు-రైలు కలిసే స్థాయిలను తగ్గించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లు, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించడం ప్రమాదాల నివారణకు ప్రధాన చర్యలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం



ఇస్తున్నాయన్నారు.తక్షణం కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో రోబి పనులు పూర్తిచేసి, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, సిగ్నలింగ్ వంటి అనుబంధ సదుపాయాలను కూడా సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, ఇతర శాఖలఅధికారులందరూ సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని, రాబోయే రోజుల్లో ఈ మార్గంలో “జీరో యాక్సిడెంట్ జోన్” లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల రవాణా సౌకర్యార్థం అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.



# బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే

## -ప్రజాస్వామ్యపు గొంతు నులిమేస్తున్నారు.
## -సిపిఐ జిల్లా స్థాయి సమావేశంలో కూనంనేని
## -చరిత్రలో నిలిచిపోయేలా శతాబ్ది ఉత్సవ ముగింపు సభ






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : బూటకపు ఎన్ కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని వీటిపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. శాంతిచర్చలు జరిపే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వం అందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని నిరాయుధులుగా దొరికిన మావోయిస్టులను పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కౌన్సిల్ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం శనివారం -స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. కొండపర్తి గోవిందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని -మాట్లాడుతూ కార్పొరేట్లకు ప్రకృతి సంపదను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే మావోయిస్టు పార్టీ నిర్మూలన శపథం చేశారని -ఆయన తెలిపారు. రాజ్యం పరిధిలో విచారణ జరిపే హక్కు ఉన్న జరపడం లేదని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని ఆయన తెలిపారు. మావోయిస్టులు ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ దేశంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన -తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని నిర్మూలించాలంటే మావోయిస్టులు ఏ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారో ఆ -సమస్యలను పరిష్కరించాలి తప్ప మావోయిస్టు పార్టీ నాయకులను కాల్చి చంపడం కాదని ఆయన తెలిపారు. దండకారుణ్యంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ యథాశక్తి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి అదే సందర్భంలో సంపన్నులకు ఈ -దేశాన్ని తాకట్టుపెడుతుందన్నారు. కేవలం మతం పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు. చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దేశం మోడీ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తుందన్నారు.

### చరిత్రలో నిలిచిపోయేలా సభ :

చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభను ఖమ్మంలో నిర్వహించనున్నట్లు సాంబశివరావు తెలిపారు. -డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావించి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ద సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను సామ్రాజ్యవాద, భూస్వామ్య పెత్తందారి వర్గాలపై పోరాటం, సాధించిన హక్కులు, విజయాలను నేటి తరానికి తెలియజేప్పేందుకే రాష్ట్ర వ్యాప్తంగా జాతాలను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహాసభల ఉద్యమ సందేశాన్ని ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లాది మందిని సమీకరించనున్నామని ఆయన తెలిపారు. చారిత్రిక సభ తర్వాత కమ్యూనిస్టు పార్టీ పురోగమనం తథ్యమని కూనంనేని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ -సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి పాల్గొన్నారు.

# వాడబలిజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





**అక్షర కలం/భద్రాచలం**

నవంబర్ ఇరవై ఒక్కటి న ?ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకోని భద్రాచలంలో వాడబలిజ సేవ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని టీఎన్జీవో (టి యన్ జి ఓ) కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం శాసన సభ్యులు ఎంఎల్ఏ.డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని వాడబలిజ జెండాను ఆవిష్కరించారువాడబలిజల సమస్యలు పరిష్కరించటం తో పాటు, సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాను అని ఎమ్మెల్యే తెల్లం హామీ ఇచ్చారు?అనంతరం జరిగిన వాడబలిజ మత్స్యకారుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రసంగిస్తూ, భద్రాచలం నియోజకవర్గంలో వాడబలిజ మత్స్యకారులకు, యువకులకు, విద్యార్థులకు, మహిళలకు మత్స్యకార సొసైటీ నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాడబలిజ కులస్థులకు చేప పిల్లల పెంపకం కోసం చెరువుల నిర్వహణకు ఏజెన్సీలో అనుమతి ఇవ్వాలని కోరగా, దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు.?నియోజకవర్గ ఎమ్మెల్యేగా వాడబలిజల సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి కోసం తాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ఎల్లప్పుడూ వాడబలిజ కులస్తులకు అండగా ఉంటామని డాక్టర్ తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు.??ఈ సందర్భంగా వాడబలిజ ఉద్యోగులు డెక్క నరసింహారావు, మాట్లాడుతూ, కులస్థులందరూ ఐకమత్యంతో ఉండాలని, సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించాలనిఆయనపిలుపునిచ్చారు.?వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పుల మురళి, మాట్లాడుతూ, రాష్ట్రంలో వాడబలిజ కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఉద్యోగ ఉపాధి రంగాలలో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీలో వాడబలిజలు పోటీ చేసి సత్తా చాటాలని కోరారు. తమ హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, తమ ఐక్యమత్యమే సంఘానికి బలం అని ఆయన ఉద్ఘాటించారు.?ఈ కార్యక్రమంలో వాడబలిజ సంఘం నాయకులు బి.రాంబాబు, అర్జున్, లక్ష్మీనారాయణ, శ్రీను, రాకేష్, రాము , నాగేంద్ర, సుందర్, శ్యామ్, ఆర్.వి రమణ, భాస్కర్, సాంబ, ఈశ్వర్, సందీప్, ప్రతాప్ , సమ్మయ్య , సాయి, నాగేశ్వరరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొక్కిరేణి గ్రామస్తులతో తిరుమలయాపాలెం .ఎస్ఐ జగదీష్

**అక్షర కలం/ తిరుమలాయపాలెం:**

రానున్న ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపడుతున్నామని తిరుమలాయపాలెం ఎస్సై జగదీష్ అన్నారు.శనివారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామాన్ని పోలీసులు సందర్శించారు.ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వున్న నేపథ్యంలో గ్రామాల్లో పర్యటించి ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక



నిఘా పెంచిఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గెలుపే ధ్యేయంగా ఇరువర్గాలు ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణల ఆధారంగా సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ప్రశాంతంగా



ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా గ్రామాలపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో ప్రశాంత వాతావరణము భంగం చేయకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# కల్లూరు ఏసిపిగా వసుంధర యాదవ్

**అక్షర కలం/ కల్లూరు:**

కల్లూరు సబ్ డివిజన్ ఏసిపిగా వసుంధర యాదవ్ శనివారం సత్తుపల్లిలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇక ఉద్యమాలే...

## టియూడబ్ల్యూజె(ఐజెయూ) జిల్లా కార్యవర్గ సమావేశంలో
## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
## కె.రాం నారాయణ
## విద్య, హెల్త్, వెల్ఫేర్, దాడుల నివారణా కమిటీలు ఎన్నిక







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలోఉద్యమాలు విస్తతం చేయనున్నట్లు టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ పేర్కొన్నారు. ఐజెయూ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని డపిఆర్సి భవన్లో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాం నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. అందుకే ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లోనూ, నియోజకవర్గాల్లోనూ, జిల్లా కేంద్రంలోనూ ఏక కాలంలో ఆందోళనలు జరిపి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్లస్థలాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మండలం, డివిజన్ కేంద్రాల్లోనూ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు హెల్త్కార్డులు అందచేయాలన్నారు. పోరాట బాట పడితేనే ప్రభుత్వంలో కదలిక వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి మైసా పాపారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఇంకా ఈ సమావేశంలో యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్, హెల్త్, సెమినార్ నిర్వహణ, సంక్షేమం, దాడుల నివారణా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎల్క్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షులు భూపాల్, కార్యదర్శి మహేందర్, నగర అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, యూనియన్ నగర కార్యదర్శి జనర్దనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, సీనియర్ జర్నలిస్టులు తాళ్లూరి మురళీకృష్ణ, మైహిద్దీన్, వేగినాటి మాధవరావు, పి.సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, కళ్యాణ పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్....

**అక్షర కలం నాగార్జునసాగర్ ః**

నాగార్జునసాగర్ ను శనివారం తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ సెక్రటరీ మెంబర్ పంచాక్షరీ కుటుంబసమేతంగా సందర్శించారు. సాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి పెద్దఊర ఇన్చార్జి తాసిల్దార్ శ్రీదేవి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బుద్ధ వనాన్ని సందర్శించి బుద్ధుని పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించారు. బుద్ధ వనంలోని బుద్ధ చరితవనం, జాతకవనం,ధ్యానవనం,స్తూప వనాలను సందర్శించి ,అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలోని బుద్ధ వనం విశేషాలను తెలిపే వీడియోను వీక్షించారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన వీరిచే బుద్ధ జ్యోతిని వెలిగించి బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర టూరిజం లాంచీలో నాగార్జున కొండను అక్కడ పురావస్తు మ్యూజియంని, పునర్ నిర్మిత కట్టడాలైన సింహాళ విహారం,మహాస్తూపం,అశ్వామేద యజ్ఞశాల మొదలగు వాటిని సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, నాగార్జునకొండ చారిత్రక వివరాలను, నాగార్జునసాగర్ డ్యాం ప్రత్యేకతలను వివరించారు.వీరితో పాటు సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, ప్రోటోకాల్ ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,కోర్టు సిబ్బంది ఖాలిక్ తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన 5 డిఎ లను వెంటనే విడుదల చేయాలి.

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్,22.)**

మరికల్: తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోస్)నారాయణ పేట జిల్లా ఎన్నికల లో భాగంగా ఈ రోజు మరికల్ యూనిట్ ఎన్నికలను రైతు వేదిక మరికల్ నందు ఈ రోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మహబూబ్ నగర్ టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు , నారాయణ పేట జిల్లా కన్వీనర్, రాజీవ్ రెడ్డి గారు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 5 %ణూ% లను, పెండింగ్ లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ , ఉద్యోగుల సమస్యల సాధన కోసం %అస్త్రశీం% యునియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ , ప్రధాన కార్యదర్శి ముజీబ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలతో నిరంతరం చర్చలు జరుపుతున్నారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమము లో మహబూ నగర్ జిల్లా కార్యదర్శి, నారాయణ పేట కో కన్వీనర్ చంద్రా నాయక్ , కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు దేశాయి నందా కిషోర్,జిల్లా సీనియర్ నాయకులు నరసిహా రెడ్డి, మోలే దామోదర్, మక్తల్ తాలూకా అధ్యక్షుడు మునవర్ అలి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు , ఎన్నికల అధికారి బాలరాజు నిర్వహించిన్నారు .



# యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలి

## విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలి..డాక్టర్ కోడి శ్రీనివాసులు



**అక్షరకలం - చండూర్**

చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంనకు చెందిన సుంకరి కృష్ణ, యాదమ్మల కుమారుడు సుంకరి మహేష్ గాంధీజీ విద్యాసంస్థలలో పదవ తరగతి వరకు చదివి ఇటీవల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం పొంది, జనగామ ఆ.ర్టి.ఏ ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న సందర్భంగా స్థానిక గాంధీజీ విద్యాసంస్థలలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు సుంకరి మహేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... తండ్రి ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తూ, కష్టపడి చదివించాడని, గ్రామీణ ప్రాంతంలో ఉండి, మంచి ఉద్యోగం సాధించిన సుంకర మహేష్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఇన్చార్జి ప్రిన్సిపల్ కందుల కృష్ణయ్య, పాలకూరి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి ..చైర్మన్ మునస ప్రసన్నకుమార్




**అక్షరకలం నల్గొండ టౌన్**

నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్గొండ జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కుల సంఘాల , అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మున్నాసు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి దేశంలో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని, ఎందుకు రాజ్యాంగ సవరణ కోసం కాంగ్రెస్ బిజెపి లు చిత్తశుద్ధితో ప్రయత్నించాలని లేనిపక్షంలో, ఆయా పార్టీలను బీసీ వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి రేపు జరగబోయే పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ జరిపించాలని బీసీలకు చట్టసభల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా తమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతిరేకంగా కొనసాగుతుందని అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్నికలను అపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని రాజ్యంగంలోని 243/ డి6 సెడ్యూల్ స్పష్టంగా ఉందని అన్నారు. కానీ, రిజర్వేషన్లు 50 శాతానికి పరిమితం చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. బీసిలు ఎంత ఉన్నారో.. తనుకు అంత రిజర్వేషన్లు ఇవ్వాలినసందేనని డిమాండ్ చేశారు. బిసి బిల్లును పార్లమెంట్లోనూ పెట్టాలని పోరాడు తున్నామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షులు చీర పంకజ్ యాదవ్, కొలగాని పర్వతాలు, గుంటోజు వెంకటాచారి, గౌరవ సలహాదారులు చిలకరాజు చెన్నయ్య,మిర్యాల యదగిరి, విద్యార్థి జేఏసీ జిల్లాచైర్మన్ అయితగోని జనార్దన్ గౌడ్, మైనారిటీ జేఏసీ చైర్మన్ అబ్దుల్ ఖదీర్, ప్రదాన కార్యదర్శి గజ్జి అజయ్ యాదవ్, జేఏసీ వైస్ చైర్మన్లు ??మార్గం సతీష్, చిలకరాజు సతీష్కుమార్, వడ్డెబోయిన రామకృష్ణ, కో-ఆర్డినేటర్ చెన్నూరి భరద్వాజ్ యాదవ్, సంయుక్త కార్యదర్శులు అనంత నాగరాజుగౌడ్, గడగోజు విజయ్, కన్వీనర్లు కర్నాటి యాదగిరి, తలారి యదగిరి, కో కన్వీనర్లు పగిల్ల సైదులు, యూత్ జేఏసీ మల్లెబోయిన సతీష్ యాదవ్, టౌన్ జేఏసీ చైర్మన్ పుట్ట వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ చెన్నోజు రాజు, అంబటి శివ, బాతుక సతీష్ యాదవ్, పులిపాటి జీవన్, యోగానంద్,జెర్రిపోతుల రమేశ్ గౌడ్, కూరెళ్ళ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయిబాబా శతవర్ష జన్మదినోత్స వేడుకులు

**అక్షరకలం - నల్గొండ టౌన్**

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతవర్ష జన్మదినోత్సవ మహోస్తవ వేడుకులు భారత దేశంలోనే కాకుండా 140 దేశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు జరుపుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయి. నల్లగొండ పట్టనం లో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యం లో శ్రీ సత్య సాయి శత వర్ష మహోస్తవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో సేవా కార్యక్రమములతో నిర్వహించబడుతున్నాయి. వరకు ప్రతి రోజు ఉదయం నగర సంకీర్తన , సాయంత్రం భజన మరియు సత్సంగం నిర్వహించ బడుచున్నది. 19 నాడు మహిళా దినోత్సవం నిర్వహించబడింది. 100 మంది బీద కుటుంబాల మహిళలకు చీరలు ఇవ్వటం జరిగింది. 20 నాడు మహా నారాయణ సేవ ద్వారా మంచి భోజనం 100 మందికి అందించటం జరిగింది. 21 నాడు పానగల్ లోని చారుమతి చిన్న పిల్లల ఆశ్రమం లో బాలవికాస కార్యక్రమము నిర్వహించబడినది. ఇందులో బాలికలకు ఆధ్యాత్మిక శ్లోకాలు, భజనలు నిర్వహించి వారికి ఆటల పోటీల కార్యక్రమము నిర్వహించబడినది. బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. 22 నాడు శ్రీ సత్య సాయి బాబా వారి పల్లకి సేవ నిర్వహించబడింద. స్వామి వారిని పల్లకి లో పల్లకి యాత్ర భజనలు ,కీర్తనలతో మరియు పద్మనగర్ కాలనీ కో లాట బృందం తో పట్టణ పురవీధుల్లో ప్రజలకు బాబా వారి దర్శనం కల్పించబడింది. మహిళా గృహస్తులు స్వామి వారిని హారతులతో స్వాగతం పలికారు. ప్రజలందరికి పులిహోర, స్వీట్ ప్రసాదం గా ఇవ్వటం జరిగింది. అందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో బాబా వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమములో మహిళా, పురుష సేవాదళ్ సభ్యులు, భక్తులు, బాలవికాస విద్యార్థులు, కాలనీ వాసులు, పురప్రముఖులు శ్రీ సత్య సాయి సేవా సమితి నల్లగొండ, కన్వీనర్ పున్నా విశ్వేశ్వర్ ఆధ్వర్యం లో పాల్గొన్నారు.



## సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బైరెడ్డి వెంకటరెడ్డి

## అట్టహాసంగా ముగిసిన భారత్ క్రీడలు

**సూర్యాపేట అక్షర కలం**






విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించినట్లైతే భవిష్యత్తు ఉన్నత శిఖరాల వైపు ప్రయాణిస్తుందని సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బైరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పసునూరు తెలంగాణ మోడల్ కాలేజ్ మరియు స్కూల్స్ నాడు మేరా యువభారత్ సూర్యాపేట జిల్లా వారి సౌజన్యంతో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఫోర్స్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెడితేనే శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించే క్రీడలకు సైతం ప్రత్యేకతను ఇవ్వాలని కోరారు. ఈ క్రీడా కార్యక్రమంలో 350 మంది యువతి యువకులు పాల్గొని పురుషులు కు కబ్బడి, రన్నింగ్, షటిల్, మహిళలకు తగ్గఫర్, రన్నింగ్, షటిల్. గెలుపొందిన వారికి ట్రోఫి సర్టిఫికెట్ మెడల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గురి చంద్రబాబు,ఫిజికల్ డైరెక్టర్ మహేష్ , బాలరాజు,సోమసుందర్, రవి,లింగస్వామి,కృష్ణ,నాగరాజు,సాధన,ం ాధ,విజయలక్ష్మి,హసీనా, తిరుమలా కళాశాల అధ్యాపక బృందం చత్రపతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్ కుమార్, శివ, పవన్ నరేష్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## మహాప్రభో దాహం తీర్చండి..!

### ప్రజల దాహార్తి తీర్చని వాటర్ ట్యాంకులు

### శిథిలావస్థలో ఉన్న ట్యాంకును

### రిపేర్ చేయించాలని ప్రజల డిమాండ్



**అక్షరకలం - మునుగోడు**

మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చే పదివేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులు ఉపయోగం లేకుండా శిథిలావస్థలో ఉన్నాయి. అధికారులు నాయకులు చొరవ తీసుకొని వాటర్ ట్యాంకులు రిపేర్ చేయించి సాగర్ వాటర్ ట్యాంకులలో నింపాలని తమ దాహార్తి తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ధర్నాను జయప్రదం చేయండి..సాయన్న




**అక్షర కలం/ భద్రాచలం**

దుమ్ముగూడెంమండలం చిన్నారుల గూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కొరసా. రాంశెట్టి, అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాసులైన ప్రజాపద్దా డివిజన్ నాయకులు సాయన్న, మాట్లాడుతూ ఈనెలఇరవై నాలుగో వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద జరగనున్న ప్రగతిశీల ఐక్య రైతు సంఘం చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని రైతు పంటల బీమాను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడానికి ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని రైతులు పండించిన పంటలను దళారులు దండుకుంటున్నారని అతి తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని రైతుల నెత్తిన మోయలేని అప్పుల భారం పెడుతున్నారని దళారులు కొనుగోలు చేయడం వల్ల రైతులకు కింటాకు వెయ్యి రూపాయలు నష్టం వస్తుందని అందుకనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు జాబితాలో పేర్లు వచ్చిన వారందరికీ ముగ్గు పోయించకుండా నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శులపై సంబంధిత అధికారులపై చర్య తీసుకోవాలని త్వరలోనే ఎన్నికల కోడ్ వస్తుందని వస్తే జాబితాలో వచ్చిన పేర్లు ఎన్నికల కోడ్ పేరుతోనే అధికారులే ముగ్గు పోయకుండా అడ్డుపడతారని అధికారుల నిర్లక్ష్యం వల్లనే నిరుపేదలకు వచ్చిన ఇల్లు నిలిచిపోతాయని నిలిచిపోయిన ఇందిరమ్మ ఇల్లు ఆగిపోవడానికి కారణమైన అధికారులపై జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని భద్రాచలం నియోజకవర్గంలో ముగ్గులు పోయకుండా నిలిచిపోయిన ఇళ్లకు బాధ్యత అధికారులేనని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లపై రాజకీయ జోక్యం లేకుండా చేయాలని సాయన్న, డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మి, రాజేష్, నాగేశ్వరావు,పున్నమ్మ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.....

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ

### బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ,

### శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహారీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం.





మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ, పి ఓ. బి రాహుల్ కి ప్రత్యేక అభినందనలు ..జాహ్నవి

**అక్షర కలం/భద్రాచలం**

గిరిజన తెగల గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లకు సంబంధించి కళాఖండాలు సేకరించి మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్ బుక్ పై పని చేస్తున్న ఇండియా హౌస్ బృందం సభ్యులు శ్రీమతి జాహ్నవి, పి డి సి డిప్యూటీ కలెక్టర్ మురళి, శ్రీమతి సోనాలి గాడ్గే అన్నారు. శనివారం నాడు భద్రాచలం పర్యటనలో భాగంగా ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియమును ఇండియా బృందం సభ్యులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల జీవన విధానాలు రీసెర్చ్ చేయడానికి రావడం జరిగిందని, మ్యూజియంలోని కళాఖండాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు పనిముట్లు చాలా బాగున్నాయని ,అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతున్నట్లు ఇక్కడి కళాఖండాలు చూసినప్పుడే మాకు పూర్తిస్థాయిలో అవగ తమైందని అన్నారు. మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. అలాగే పాతతరం గిరిజనులు ఆస్వాదించిన గిరిజన వంటకాలు ఇప్పపువ్వు లడ్డులు, మిల్లెట్ బిస్కెట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని తెలుపుతూ గిరిజనులు సంస్కృతిని అంతరించిపోకుండా కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఉద్యానవ నాధికారి ఉదయ్ కుమార్, భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వమిది

## ప్రభుత్వ పథకాలన్నీ మహిళల పేరిటే అమలు.

## మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

### మక్తల్ లో అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, నవంబర్ 22.)**

మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని, మహిళాభివృద్ధి తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకం మహిళల పేరిట అమలు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక , పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి





శ్రీహరి పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం తీసుకుని ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫా%శీ%ల బాధ్యత, ఉచిత బస్ ప్రయాణం, మహిళలకు పెట్రోల్ పంపులు, సోలార్ ప్లాంట్లు లాంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మక్తల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నియోజకవర్గంలోని ప్రతి మండలానికి పది మంది చొప్పున మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వం తూకం వేసిన నాసిరకం చీరలను పంపిణీ చేస్తే తమ ప్రభుత్వం నాణ్యమైన నేత చీరలను పంపిణీ చేస్తోందన్నారు. ఆడబిడ్డలు చీరలు కడితే చీరకే అందం వచ్చేలా ఉంటుందన్నారు. గతంలో ఇచ్చిన చీరలు పంట పొలాలకు కంచె లు గా మారాయని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం సిరిసిల్లలో నేతన్నలు నేసిన రెండు రకాల డిజైన్ గల చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తోందని, మహిళల ఆత్మగౌరవమే తమకు ప్రాధాన్యం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు చీరను అందిస్తామన్నారు. చీర సారె తో గౌరవం పెరుగుతుందని, అది తమకు కూడా ఎంతో గౌరవం అని మంత్రి తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి అక్కా చెల్లి, తల్లికి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. అదేవిధంగా నియోజక వర్గంలో కృష్ణా, మాగనూరు



మండలాల మినహా మిగతా మండలాల్లో నీటి వనరులు లేవని, నాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాజెక్టులు తప్ప వేరే ఏమీ లేవన్నారు. కానీ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి నారు మడులు లేని ఊరు ఉండరాదని రూ.4500 కోట్లతో ఒట్టిపోయిన ఈ ప్రాంతంలో మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల శ్రీకారం చుడుతున్నారని, వచ్చే నెల 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పథకానికి భూమి పూజ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 28 రాష్ట్రాల్లో అమలు లేని సన్న బియ్యం మన రాష్ట్రంలో ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరి కాదు సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు సన్న రకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు. అప్పట్లో ఏ దసరా, ఉగాది, దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వం 7.50 లక్షల కోట్ల అప్పులు చేసిందని, ఇప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిన తమ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను నేర వేరుస్తోందని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లకు 175 కోట్లు ఖర్చు అవుతోందని తెలిపారు. నియోజక వర్గానికి 70 కోట్లతో రోడ్లు వచ్చాయని, కోర్టు, డిగ్రీ కాలేజ్ వచ్చిందని, ఇప్పుడు రూ.200 కోట్లతో మక్తల్ లో పేదింటి పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి వచ్చే నెల 1న సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేయడానికి వస్తున్నారని మంత్రి తెలిపారు. కాయలు, పండ్లు ఉన్న చెట్లకి రాళ్ళ దెబ్బలు ఉంటాయని, ఇచ్చినవి .. వచ్చినవి. అడగరు కానీ, ఒకరిద్దరి కి రాకపోతే తప్పు పట్టడం సమంజసం కాదని అన్నారు. జిల్లాలో ఇంకా కొన్ని ప్రాంతాల్లో మహిళలు బహిర్భూమికి వెళ్తున్న సందర్భాలు ఉన్నాయని, ఆ పరిస్థితి పోవాలని, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని, లేని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే మరుగు దొడ్డి మంజూరు చేసే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పదో తరగతి విద్యార్థుల హాజరు, మార్కుల వివరాలను తెలిపేందుకు చదువుల పండగ పేరిట రూపొందించిన క్యూ ఆర్ కోడ్ తో తల్లిదండ్రులు తమ పిల్లల సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చని మంత్రి తెలిపారు. అంతకు ముందు ఆ వాల్ పోస్టర్ల ను కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ

.. జిల్లాలో ఈ రోజు నుంచి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా ప్రారంభం అయిందని, నాలుగైదు రోజులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో అన్ని జిల్లాల కలెక్టర్లతో ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమం గురించి తెలియ జేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మన జిల్లా ప్రగతి చాలా బాగుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి కి ఫోన్ చేసి జిల్లా కేంద్రంలోని మహిళా పెట్రోల్ బంక్ గురించి అడిగి తెలుసుకున్నారని, లాభాలతో నడుస్తున్న నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్ ను సందర్శించాలని, నారాయణ పేట మహిళా పెట్రోల్ బంక్ ను మోడల్ గా తీసుకుని మీరు మీ మీ జిల్లాల్లో పెట్రోల్ బంక్ లను ఏర్పాటు చేసుకోవాలని ఇతర జిల్లాల మహిళా సమాఖ్య సభ్యులకు తెలపడం మన జిల్లాకు గర్వ కారణం అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ అనిల్, డీ పీ ఎం లు, ఏ పీ ఎం లు, మక్తల్ కు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్లకు ఐదు రోజుల మెడిటేషన్ శిక్షణ కార్యక్రమం

**అక్షరకలం నల్గొండ టౌన్**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ, నల్గొండ జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ, సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అడ్వకేట్ల కోసం 5 రోజుల మెడియేషన్ (మధ్యవర్తిత్వం) శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 2025 నవంబర్ 23వ తేదీ నుండి నవంబర్ 27వ తేదీ వరకు నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, అన్నేపర్తిలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అండ్ హైకోర్టు న్యాయమూర్తి హాజరు కానున్నారు. అదేవిధంగా, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్, మెడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్, హైకోర్టు ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ, సభ్యులు సూరెపల్లి నందా, న్యాయమూర్తి, మెడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్, హైకోర్టు ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ వర్చువల్‌గా హాజరై అడ్వకేట్లకు శిక్షణ ఇవ్వనున్నారు. నేడు ఉదయం 9:00 గంటలకు?మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నందు?తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలు ప్రాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి రాక సందర్భంగా జిల్లా న్యాయ సేవలు ప్రాధికార సంస్థ, నల్గొండ ఛైర్మన్, అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి జి. సంపూర్ణానంద హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థులు




**అక్షరకలం - చండూర్**

ఇటీవల నకిరేకల్ లో జరిగిన ఇంటర్ స్టేట్ షోటోకాన్ స్టేట్ లెవెల్ చాంపియన్షిప్ పోటీలలో స్థానిక సన్ షైన్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఫిదియాన్ ఎనిమిదవ విభాగంలో గోల్డ్ మెడల్, సౌద్ ఏడవ విభాగంలో గోల్డ్ మెడల్, విగ్నేష్ 6వ విభాగంలో గోల్డ్ మెడల్, ఐదవ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరాటేలో ప్రతిభ చాటిన ముగ్గురు విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, మెమొంటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కరాటే ద్వారా శారీరిక దారుఢ్యం, దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించుకోవచ్చునని, క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగవచ్చునని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడంలో కరాటే శిక్షణ కీలకమని అన్నారు. సమాజంలో చదువుతోపాటు బహుముక ప్రజ్ఞాశీలులై ఉండడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజిబిఎస్ ఆటో స్టాండ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి:

### ఎంజిబిఎస్ రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన టీజేఎస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ:

**హైదరాబాద్: నవంబర్ 22, ( అక్షర కలం న్యూస్):**



ఎంజిబిఎస్ బస్ స్టాండ్ లో ఆటో స్టాండ్ సమస్యపై ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ ఎంజీబిఎస్ రీజనల్ మేనేజరు జే.శ్రీలత గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, ఆటో స్టాండ్ విషయంలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించం జరిగిందన్నారు. దాదాపు వారి సమస్య పరిష్కార దిశగా ఉందని, ఆటో స్టాండ్ కు ఇబ్బందులు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్మిక సంఘ నాయకుడు ప్రవీణ్ జగన్నాథం పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు: మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్.

### - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,22)**

మద్దూర్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈరోజు మద్దూర్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మద్దూరు పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో “స్పిరిట్ ఆఫ్ ద గేమ్స్:

### కనెక్టింగ్ తెలంగాణ అండ్ నార్త్ ఈస్ట్” చర్చాగోష్టి

**హైదరాబాద్: నవంబర్ 22,( అక్షర కలం న్యూస్):**

తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా ఈరోజు “స్పిరిట్ ఆఫ్ ద గేమ్స్ - కనెక్టింగ్ తెలంగాణ అండ్ నార్త్ ఈస్ట్” అనే అంశంపై విశిష్ట చర్చాగోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల నుంచి ప్రముఖ క్రీడాకారులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.మిజోరం రాష్ట్ర యువజన సేవల %డ% క్రీడల శాఖ మంత్రి లాల్లింగ్ లోవా హ్మర్ “మిజోరం -ఫ్యూచర్ స్పోర్ట్స్ పవర్ హౌస్” అంశంపై మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాలలోని క్రీడా ప్రతిభను జాతీయ వేదికకు తీసుకెళ్లే అవకాశాలను వివరించారు.తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తెలంగాణలో క్రీడల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించారు.బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గోపీచంద్ తన అకాడమీ నిర్వహణ, ప్రతిభావికాస విధానాలపై మాట్లాడారు.పద్మశ్రీ




అవార్డు గ్రహీత, ఫుట్‌బాల్ స్టార్ బయ్ చింగ్ భూటియా క్రీడా సంఘాలు, ప్రజల భాగస్వామ్యంపై ప్రాధాన్యతను వివరించారు.మణిపూర్ వెయిట్‌లిఫ్టింగ్ స్టార్, పద్మశ్రీ మీరాబాయి చాను క్రీడల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అంచనా వేసి, వాటి పరిష్కార దిశలో సూచనలు చేశారు.అర్జున అవార్డు గ్రహీత బాక్సర్, ఎల్. సరితాదేవి క్రీడాకారుల తీర్చిదిద్దడంలో కోచ్‌ల కీలకపాత్రను విశదీకరించారు.త్రిపురకు చెందిన అర్జున అవార్డు గ్రహీత మంతు దేవనాద్ జిమ్నాస్టిక్స్ క్రీడాకారుల అభివృద్ధిలో అకాడమీల ప్రాధాన్యాన్ని వివరించారు.క్రీడా జర్నలిస్టు ఇంద్రనీల్ దాస్ ఈశాన్య రాష్ట్రాల్లో క్రీడల వల్ల సంభవించిన సామాజిక మార్పులను వివరించారు.మణిపూర్ వెటరన్ జర్నలిస్టు ప్రదీప్ ఫాంజోభం చర్చాగోష్టి సమన్వయకర్తగా వ్యవహరించారు.వక్తలు తెలంగాణ%-%ఈశాన్య రాష్ట్రాలకు క్రీడా రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను గుర్తిస్తూ, ప్రభుత్వాలు, క్రీడా సంఘాలు, ప్రజలు కలిసి పనిచేసే అవసరాన్ని హైలైట్ చేశారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డా. సోనీ బాలాదేవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన పలువురు అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు, క్రీడా సంఘాలు, ఫెడరేషన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ హక్కులకై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కండి..జెర్రిపోతుల ధనంజయ

**అక్షరకలం - చండూర్**

కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మికులందరూ సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ పిలుపునిచ్చారు.శనివారం చండూరు మండల కేంద్రంలో లేబర్ కోడ్స్ అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిఐటియు చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాలుగు లేబర్ కోడ్స్ కు అమలు కు జారీ చేసిన నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.బి.జె.పి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30న నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, మొగుదాల వెంకటేశం, కత్తుల సైదులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు బిపంగి నాగరాజు, ఇర్గి యాదగిరి, నల్లగంటి లింగస్వామి,హమాలి యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, నాగరాజు, కోశాధికారి రేణుక, కలమ్మ, గండూరి వెంకన్న, కృష్ణయ్య, నాగరాజు, రమేష్, కృష్ణ, శ్రీరాములు, ధనయ్య, వెంకన్న, అలివేలు, చంద్రమ్మ, రవమ్మ, ముత్తమ్మ, జంగమ్మ, ఎల్లమ్మ, రజితతదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గ పోరాటాలు

### కార్మిక వర్గం నుండి మోడీకి ప్రతిఘటన తప్పదు

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు ప్రకటించిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని అప్పటివరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని మోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గ ప్రతిఘటన తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక యాజమాన్యం అనుకూల లేబర్ కోడ్స్ ను గుడ్డిగా ఏకపక్షంగా అమలు చేయడం మోసపూరిత చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుతం అమలు లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో దుర్మార్గమైన లేబర్ కోడ్స్ అమలు చేయాలని చూసిన ప్రతి సందర్భంలో కార్మిక నిరసన చేసిందని అందుకు భయపడిన బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ఆగి బీహార్ ఎన్నికల విజయం ఊపుతో ఇప్పుడు అమలు చేయాలని కార్మిక వర్గ హక్కులు కాల రాయాలని చూస్తే సమరశీల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ తెచ్చిన వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాలకోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ 2020, అప్రజా స్వామికం అది తిరోగమన చర్య అని అన్నారు. కార్మిక వర్గం పైన జరిగిన ఈ దాడిని సంఘటితంగా ఎదుర్కొంటామని పేర్కొన్నారు. వందేళ్ల క్రితం పోరాడి సాధించుకున్న చట్టాలను కార్మికులకు దూరం చేశారని అన్నారు. కార్మికుల ప్రాణాలతో వారి జీవితాలతో చెలగాటం వాడే ఈ లేబర్ కోడ్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మిక వర్గం అంగీకరించబోదని హెచ్చరించారు.



# యువత ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి






### స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలి

### చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

యువత చదువులోనే కాకుండా, సంస్కృతి, కళలలు, సాహిత్యం, పెయింటింగ్ రంగాలలో రాణించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 2025 - 26 జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను శనివారం ఆయన కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. యువతను ఉద్దేశించి జెసి మాట్లాడుతూ నేటి యువత తమ ప్రతిభను వెలికి తీసి దేశ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని, స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. యువత శక్తివంతంగా ఉంటే దేశం శక్తివంతంగా ఉంటుందని, మీ భవిష్యత్తును నిర్ణయించి శక్తి మీలోనే ఉందని, స్వామి వివేకానంద బోధనలు ప్రతి యువతలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచుతాయని అన్నారు. గమ్యస్థానం చేరుకునే దాకా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మీలో ఉన్న ఉత్తేజం దేశానికి, శక్తికి ప్రతిక కావాలని, యువత చదువులోనే కాకుండా సంస్కృతి, కళలలు, సాహిత్య రంగంలో రాణించాలని, వివేకానందుడు ప్రపంచానికి భారతీయ సంస్కృతి, విలువలు, యువత శక్తిని గుర్తు చేసిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి కాలేజీ ప్రిన్సిపల్ ఉపేందర్, ఒకేషనల్ ప్రిన్సిపల్ రాకేంద్, నాగార్జున డిగ్రీ ఓపెన్ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ అనిల్, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనిషా సింగ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మరికల్ లో ఫ్రూట్స్ డే...- రిషి హైస్కూల్,మరికల్...



**(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 22,)**

ఫ్రూట్స్ డే సందర్భంగా రిషి హై స్కూల్, మరికల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆనందభరితంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అత్యుత్సాహంగా పాల్గొని, వివిధ రకాల పండ్ల గురించి అవగాహన పెంచే విధంగా సృజనాత్మక ప్రదర్శనలు చేశారు. చిన్నారులు తమతమ తరగతుల వారీగా పండ్ల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలు మరియు వాటి వినియోగంపై ఆకర్షణీయమైన మోడల్స్, డ్రెస్సింగ్, స్పీచెస్ ద్వారా అద్భుతంగా ప్రదర్శన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ రమేష్ శెట్టి,ప్రిన్సిపల్ సోజిష్ ,స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిసీనియర్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి గారు,తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఫ్రూట్స్ డే ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారం, పండ్ల ప్రాముఖ్యత, శరీరానికి పండ్లు కలిగించే ప్రయోజనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించబడింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు.రిషి హై స్కూల్ తరపున, విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసే ఇలాంటి విద్యా-సాంస్కృతిక కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నామని తెలియజేస్తున్నాము.

# రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం :

### ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు:

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా, ప్రతినిధి, నవంబర్ 22)**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలమేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింపి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ న్యాయమూర్తులకు మరియు పోలీస్ అధికారులకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రజలు ఈట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్ క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసులగురించి ఆరాదీశారు. తదుపరి కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ వింధ్య నాయక్, మరియు లింగయ్య ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### అందులో భాగమే మహిళా సంఘాలతో రైస్ మిల్లుల ఏర్పాటు

### పైలెట్ పద్ధతిలో ముందుగా నల్గొండ జిల్లాలో ప్రారంభించేందుకు చర్యలు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### తక్షణమే స్థలాన్ని చూడాలని

### జిల్లా కలెక్టర్ కు ఆదేశం

### మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేసిన మంత్రి

### 2.20 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల అందజేత


**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తెచ్చిదిద్దాలన్న సంకల్పంతో మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, బస్సులు, పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ ద్వారా ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే రైస్ మిల్లుల కొరతను దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులను నిర్వహించే బాధ్యతను కూడా వారికి అప్పగించాలని ఆలోచించినట్లు తెలిపారు. ప్రభుత్వమే మహిళా సంఘాలకు రుణం మంజూరు చేసి ఆర్ అండ్ బి శాఖ ద్వారా రైస్ మిల్లులు నిర్మిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. శనివారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పైలెట్ పద్ధతిన నల్గొండ జిల్లాలో మహిళల చేత రైస్ మిల్లులు ఏర్పాటు చేయిస్తామని, జిల్లాలో రైస్ మిల్లుల కొరతను ఈ విధంగా తీరుస్తామని, ఇందుకుగాను వారికి ముందుగా రుణాలు అందజేసి రైస్ మిల్లులను వారే నిర్వహించుకునేలా దానిపై వచ్చే లాభం ద్వారా ప్రతినెల తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించేలా, తద్వారా లాభం పొందే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన స్థలాలను చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వచ్చే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రైస్ మిల్లులు ఏర్పాటు చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు ఉచిత బస్సు సౌకర్యాన్ని, బస్సులను వారే నిర్వహించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కేటాయింపు, బడి పిల్లల యూనిఫామ్ లు కుట్టే బాధ్యత అప్పగించామని, దీని ద్వారా మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారి నిలబడినమే కాకుండా, కుటుంబాలను పోషించుకుంటూ ఆదాయం ఆర్జించవచ్చని తెలిపారు.మహిళలు స్వయంకృషితో పైకి వచ్చేందుకు పెట్రోల్ పంపులు కేటాయించామని, నల్గొండ జిల్లాలో రద్దీ ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు ద్వారా ప్రతినెల 10 లక్షల ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆత్మగౌరానికి తగ్గట్టుగా మహిళా సంఘాల కే కాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేస్తున్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రితో సహ మంత్రివర్గం చీరల డిజైన్ కు ఏడాది పాటు ఆలోచించి మంచి నాణ్యమైన చీరలను మహిళలకు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి చీరలకు గాను, ప్రస్తుతం 65 లక్షలు రావడం జరిగిందని, మరో 35 లక్షలు రాగానే పట్టణాలలోని మహిళలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

**150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాలలు.....**

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నల్గొండ జిజిహెచ్, మెడికల్ కళాశాలలు ఎంతో అభివృద్ధి చేశామని, జిజిహెచ్ లో ప్రతినెల 800 డెలివరీలతో పాటు, అత్యాధునిక శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని 5 నుంచి 10 లక్షల పెంచామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, తాను సొంత నిధులతో ఏఎంఆర్పి కాలువలను బాగు చేయించానని, మహిళలు పిల్లల్ని బాగా చదివించుకోవాలని, వారు కుట్టుమిషన్ ల ద్వారా శిక్షణ పొందేందుకు, ఇతర నైపుణ్యాల అభివృద్ధి కోసం న్యాక్ ద్వారా భవనాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే పనులు పూర్తయితాయని, మహిళలు స్వయం ఉపాధి పొందడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వచ్చే 3 సంవత్సరాల్లో నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా 29 వేల కోట్ల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లపై ఖర్చు చేయడం జరుగుతున్నదని, 400 కోట్లతో నల్గొండ జిల్లాలో డబుల్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ...ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, ఇందులో బాగానే మంచి నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీ చేస్తున్నామని, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు, బస్సు నిర్వహణ వంటి సౌకర్యాలు కలగజేసామని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల చీరలు ఇస్తున్నామని, ఇవి మంచి సిల్క్, కాటన్ చీరలని, సిరిసిల్లలో తయారైనవని, అర్హులైన ప్రతి ఒక్కరికి చీర అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలు గ్రామాలలో నిర్వహించే సమావేశాలలో ఆర్థిక అంశాల తో పాటు, సామాజిక అంశాలను కూడా చర్చించాలని, ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తే ఆర్థికంగా సహాయం చేసి మహిళలు బాగుపడేందుకు సహకారం అందిస్తామని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందని ,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంతకుముందు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి జిల్లా మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ తో పాటు, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి రెండు కోట్ల 20 లక్షల రూపాయల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ హఫీజ్ ఖాన్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955